ప్రజాశక్తి

శుక్రవారం 11 ఏప్రిల్ 2025 8 పేజీలు

ప్రకాశం బాపట్ల







పొగాకు తగలబెట్టి నిరసన తెలుపుతున్న రైతులు

పొగాకు తగలబెట్టి..నిరసన

నల్లబర్లీని వెంటనే కొనాలని రైతుల డిమాండ్

ప్రజాశక్తి-ఇంకొల్లు

నల్లబర్లీ పొగాకును వెంటనే కొనుగోలు చేయాలని రైతుసంఘం, కౌలురైతు సంఘం డిమాండ్ చేశాయి. ప్రైవేట్ కంపెనీలు నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేయకపోవడం, ప్రభుత్వం కూడా రైతులను పట్టించుకోకపోవడానికి నిరసనగా రైతులు, కౌలు రైతులు ఇంకొల్లు స్తూపం సెంటర్లో గురువారం పొగాకు తగలబెట్టి.. నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతుసంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేస్తామని చెప్పి.. తీరా రైతులు సాగు చేశాక.. ప్రైవేట్ కంపెనీలు ఇప్పుడు ముఖం చాటేశాయని, కొనుగోలు చేయటానికి ముందుకు రావడం లేదని విమర్శించారు. లక్షలాది రూపాయలు పెట్టుబడిగా పెట్టి సాగుచేసిన రైతులు, కౌలు రైతులు పొగాకు కొనుగోలు చేయకపోవడంతో ఆందోళన చెందుతున్నారని, ప్రభుత్వం కూడా పట్టించుకోవటం లేదని విమర్శించారు. బర్లీ పొగాకును కూడా బోర్డు పరిధిలోకి తీసుకోవాలని, రైతులకు గిట్టుబాటు అయ్యే విధంగా కొనుగోలు చేయాలని కోరారు. ఈ విషయంపై ఈ పాటికే కలెక్టర్‌ను కలిశామని, ప్రైవేట్ కంపెనీల యజమానులను కూడా కలిశామని చెప్పారు. వెంటనే కొనుగోలు చేసి ▶ 3లో

రియల్..ఢమాల్.!

- నేల చూపుల్లో రియల్ ఎస్టేట్ రంగం.!
- తగ్గించి అమ్మేందుకూ సిద్ధమే.!
- కొనుగోలు చేసే వారు కరువు



అమ్మకానికి సిద్ధంగా ఉన్న ప్లాట్లు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం జిల్లా అవుతుందనే భావనతో కొందరు ఎడాపెడా భూములు కొనేశారు. ఒకరిపై మరొకరు పోటీపడ్డారు. దళారులు కూడా ఇదే అదునుగా ధరలను పెంచేశారు. తమకు అనుకూలమైన కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రియల్ భూమ్ నింగిలోకి దూసుకుపోతుందని ఎంతో ఆశపడ్డారు. కానీ మార్కాపురం జిల్లా ఇప్పట్లో అయ్యేలా లేదనే నిరుత్సాహంతో రియల్ వ్యాపారం ఒక్కసారిగా నింగి నుంచి పాతాళానికి దిగజారింది. భూములు కొనేవారు లేకపోవడంతో అధిక ధరలు పెట్టిన వారు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మార్కాపురం పట్టణంతో పాటు సమీప గ్రామాల్లో రహదారులను ఆనుకొని ఉన్న పంట పొలాలను కూడా ప్లాట్లుగా మార్చేశారు. అందరి అంచనాలు తలకిందులయ్యాయి. అప్పులు చేసి రియల్ వ్యాపారంలో పెట్టుబడులు పెట్టిన వారు నిలువునా మునిగారు.

కొనేవారు ఎక్కడ...?

వడ్డీలకు డబ్బులు తెచ్చి మరీ అధిక ధరలు భూములు కొనేసిన వాళ్ల కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నారు. వడ్డీలు కట్టలేక, భూములను అమ్ముకోలేక గగ్గోలు పెడుతున్నారు. ఎంతో కొంత తగ్గించి అయినా స్థలాలను విక్రయించాలని చూస్తున్నా సరే... కొనుగోలు చేసేవారు మాత్రం కనిపించడం లేదు. అటు వడ్డీలు కట్టలేక... ఇటు స్థలాలు అమ్ముకునే మార్గం కనిపించక పలువురు తీవ్ర మనోవ్యథకు గురవుతున్నారు.

సిఎం వచ్చి.. వెళ్లినా.!

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల కాలం తరువాత సిఎం చంద్రబాబు గత మార్చి 8న మార్కాపురంలోని జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. చంద్రబాబు మార్కాపురం వస్తున్నారని, జిల్లా ప్రకటిస్తారని ఆశపడ్డారు. సిఎం చంద్రబాబు కూడా ఎన్నికల ముందు జిల్లాగా ప్రకటించిన తరువాత మార్కాపురం వస్తానని సభలో చెప్పడం జరిగింది. ఎలాగూ మార్కాపురం వచ్చారు కదా... మార్కాపురం జిల్లా అవుతుందనుకున్న వాళ్లందరిలో చంద్రబాబు పర్యటన నిరుత్సాహాన్ని నింపింది. మార్కాపురం జిల్లాపై చంద్రబాబు మాటల్లో స్పష్టత లేకపోవడంతో ఆయన పర్యటన తరువాత రియల్టర్ల ఆశలు అడియాసలయ్యాయి. ఏమీ రాదని, ఏమీ చేయరనే భావనలో అధికార పార్టీ నేతలు సైతం ఉన్నారు. చంద్రబాబు వచ్చి వెళ్లినా... రియల్ రంగంలో ఎలాంటి మార్పు రాకపోవడంతో రియల్ ఎస్టేట్ రంగాన్ని నమ్ముకుని రూ. కోట్లలో పెట్టుబడులు పెట్టిన వారు ఏమి చేయాలో దిక్కుతోచక తలలు పట్టుకున్నారు.

'వెట్టిచాకిరీ' చేయించిన వ్యక్తులపై

అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

- బాధితులకు వెంటనే రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించాలి
- సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.మణిలాల్



బాధితులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-రేపల్లె

వెట్టిచాకిరీకి గురై నిర్బంధించబడ్డ బొబ్బర్లంక ఎస్టీ కుటుంబాలను 15 సంవత్సరాల నుంచి అమ్మకాలు చేసిన అందరిపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.మణిలాల్ డిమాండ్ చేశారు. వెట్టిచాకిరీకి గురైన కుటుంబాలకు ప్రభుత్వం తక్షణం రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించాలని కోరారు. సిపిఎం, కెవిపిఎస్, ఐద్వా, ప్రజాసంఘాల నేతలు బొబ్బర్లంక ఎస్టీ కాలనీలో వెట్టిచాకిరి గురైన కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా సీహెచ్.మణిలాల్ మాట్లాడుతూ భార్యాభర్తలైన నంబూరు పద్మ, అగ్ని వెట్టిచాకిరీ, అమ్మకాలకు గురవుతున్న విషయం జిల్లా కలెక్టర్‌కి, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసిన అనంతరం వెలుగులోకి వచ్చిందన్నారు. సమాజంలో ఎన్ని చట్టాలు ఉన్నప్పటికీ ఎస్సీ, ఎస్టీలు కులవివక్షకు, దోపిడీకి, అన్యాయానికి గురవుతున్నారని చెప్పటానికి ఇంతకంటే నిదర్శనం ఏమీ లేదన్నారు. రాజ్యాంగంలో అనేక హక్కులు ఉన్నప్పటికీ చెన్ను కోటేశ్వరరావు, చెన్ను వెంకటేశ్వరరావు, చెన్ను ఏగేసు, చెన్ను అస్విస్వరరావు 15 సంవత్సరాల కాలం నుండి లక్షలాది రూపాయలకు మనుషులని అమ్మకాలు చేస్తూ.. వెట్టిచాకిరీ చేయించుకుని, వారి శ్రమను దోచుకొని లక్షలాది రూపాయలు సంపాదించుకున్నారని పేర్కొన్నారు.

ఫిర్యాదుదారులు నంబూరు పద్మ, అగ్ని కుటుంబంమే కాకుండా నక్క అంకాలు, లక్ష్మి కుటుంబంతోనూ చెన్ను ఎగేసు వెట్టిచాకిరీ చేయించాడన్నారు. సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరమ్మ ప్రస్తుతం కూడా చెన్ను అస్విస్వరరావు దగ్గర ఎలిసెట్టిదిబ్బలో నిర్బంధించబడ్డారన్నారు. ఉప్పాల అంకాలు, చిట్టెమ్మ కుటుంబం వాళ్ల మాట వినలేదని సొంతంగా చేపల వేట చేసుకుంటున్నారని నిర్బంధించి మూడు నెలల క్రితం బోటు పగలగొట్టారని పేర్కొన్నారు. ప్రస్తుతానికి వెలుగులోకి వచ్చిన ఈ నాలుగు కుటుంబాల వాళ్లు వెట్టిచాకిరీ, అమ్మకాల వల్ల తమ జీవితం మొత్తం కొన్ని సంవత్సరాల పాటు బెదిరింపులు, దాడులకు గురయ్యారన్నారు. కావున నిందితులపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయకపోవటానికి ఆటంకాలు ఏమిటో బాహ్య సమాజానికి అధికార యంత్రాంగం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్టీ కుటుంబాన్ని బెదిరించి దుర్భాషలాడితే ఎస్సీ, ఎస్టీ కేసు పరిధిలోకి వస్తుందని, కావున వెట్టిచాకిరీ ▶ 3లో



వెట్టిచాకిరీ వ్యవస్థ నిర్మూలనకు కృషి

కలెక్టర్ తమీమ్అన్సారియా

3లో ▶



దర్శిలో గాలి వానకు నేలవాలిన బొప్పాయి తోట

గాలివాన బీభత్సం

దెబ్బతిన్న బొప్పాయి తోటలు

మెయిన్ 6లో ▶



మెడల్స్ అందుకుంటున్న చిన్నారులు

గిన్నిస్ రికార్డు అందుకున్న వైపాలెం చిన్నారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలేనికి చెందిన శ్రీ వేంకటేశ్వర భరతనాట్య అకాడమీలో శిక్షణ తీసుకున్న చిన్నారులు భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో 2023 డిసెంబర్‌లో తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్‌లో జరిగిన అల్ ఇండియా నాట్య ప్రదర్శనలో పాల్గొన్నారు. భరత నాట్యాన్ని ప్రదర్శించారు. అందరినీ ఆకట్టుకున్నారు. ఈ క్రమంలో ఆ చిన్నారులు గిన్నీస్ రికార్డుకు అర్హత పొందగా గురువారం హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ భవనంలో గిన్నిస్ రికార్డులను అందుకున్నారు. గిన్నిస్ రికార్డులు అందుకున్న మందుల సాయి ఆహ్లాదిత, తాళ్లపల్లి నాగబాల నందిని, తాళ్లపల్లి నాగబాల వైష్ణవి, ఆముదం సిరిచందన, పిండి తేజస్వినిలను భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. రికార్డు సర్టిఫికెట్స్, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా గిన్నిస్ రికార్డులు అందుకున్న చిన్నారులతో పాటు నాట్య గురువు మందుల భారతీ నాయుడును పలువురు అభినందించారు.

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఇ.పి.నెం: 68/2022
ఇన్
ఓ.ఎస్.నెం: 445/2019

మూల శ్రీనివాసరెడ్డి .... డి.హెచ్.ఆర్
వర్సెస్
అంగులూరి రామాంజనేయులు........... జె.డి.ఆర్
టు,
అంగులూరి రామాంజనేయులు, తండ్రి: లక్ష్మయ్య, మద్దలకట్ట గ్రామం, పెద్దారవీడు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు ఇ.పి.ని డిహెచ్ఆర్ నీకు చెందిన ఆస్తిని వేలం వేయించి డిక్రీ బాకీ వసూలు చేయు నిమిత్తం పై కోర్టులో దాఖలు చేయగా సదరు ఇ.పి. నందు మీకు ఆర్డర్ 21 రూల్ 54 నోటీసులు ఎన్ని పర్యాయములు పంపిననూ మీరు సమన్లు తీసుకొనక తిప్పి పంపుట వలన శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం తేదీ: 23-04-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10:30 గంటలకు పై కోర్టు నందు మీరు స్వయముగా గానీ, మీ తరపు అడ్వకేట్ ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వులతో //
వాయిదా: 23-04-2025
మార్కాపురం

దొడ్డా సత్యనారాయణరెడ్డి
అడ్వకేట్, మార్కాపురం.

OFFICE OF THE RECOVERY OFFICER-II
DEBTS RECOVERY TRIBUNAL
(DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY OF FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavanam, Saibaba Street,
Daba Gardens, Visakhapatnam-530020.
Government Of India

DEMAND NOTICE
(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS & BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME TAX ACT, 1961)
R.P. No. 246 of 2019 in OA No.516 of 2018
Union Bank of India, Ayodhyanagar Branch, Vijayawada, Krishna District
Versus
Sri Chilakapati Bala Bhaskara Rao

To
CD: Sri Chilakapati Bala Bhaskara Rao, S/o Brahmanandam, D.No. 10-2-24, Balajiraopet, Beside Brahmanaseva Samithi, Lawyerpet, Ongole, Prakasam District.

This is to notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam in **OA/516/2018** an amount of **Rs.28,61,332/- minus Rs.25,65,000/-** by way of sell Mortgaged Property (Part Satisfaction memo was filed on **21.02.2019**) along with pendentellite and future interest **@ 9.65% p.a.** compounded with monthly rests w.e.f. **11/04/2018** till realization and costs has become due against you (Jointly and severally/Fully/Limited).

2. You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under.

3. You are hereby ordered to declare on an affidavit the particulars of yours assets on or before the next date of hearing.

4. You are hereby ordered to appear before the undersigned on **08-04-2025 at 10.30 a.m** for further proceedings.

5. In addition to the sum aforesaid you will be liable to pay,

(a) Such interest as is payable for the period commencing immediately after this notice of the execution proceedings:

(b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount due.

Given under my hand and the seal of the Tribunal, on this date: **25-02-2025**

(B.N.S.V.S.K.BANGARRAJU)
Recovery Officer.

ఘనంగా రథోత్సవం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల: మండలంలోని ఐనముక్కల, తిమ్మాపురం గ్రామాలలో శ్రీరామనవమి వేడుక లలో భాగంగా గురువారం రథోత్సవాన్ని ఆయా గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



రథోత్సవం నిర్వహిస్తున్న గ్రామస్తులు

BEFORE THE HON'BLE MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL AT BANGALORE (SCCH-2)
M.V.C. No. 7957/2024
PETITIONERS: Smt. M.Keertana & others V/s.
RESPONDENTS: Sri.K.Chandrasekar reddy & another
NOTICE TO RESPONDENT NO.1
To, Sri.K.Chandrasekar reddy S/o. K.Avula reddy Major R/o. No. 1-174-Z-4 Markapur mandal Near Chinna bridge Prakasam dist Andhra Pradesh-523316.
WHEREAS, the petitioners have instituted the above against you and another claiming compensation 50,000/- (fiffy lackhs only), for the petition death of M.Anjalappa S/o. M.Gangappa, in a road traffic accident occurred on 31-8-2024 at about 9-30 PM at Pulikallu village, PTM mandal, Annamayya dist, Andhra Pradesh, with your Tractor and Trailer bearing Registration No. AP-27-TW-1875 and AP-27-TW-1849. You are hereby summon to appear in this court in person or by a pleader on 14.05.2025 at 11.00 a.m. to answer the same, failing which the above petition will be disposed off exparte.
Given under my hand and seal of court this 8th day April of 2025
By Order of the Court
Assistant Reqstrar, Court of Small Causes, Bangalore-560009
Sri. T.V.Ramesh Advocate, 'AMMA' 3RD CROSS, ADARSHA NAGAR MALUR-563130 OF KOLAR DIST. KARNATAKA.

CHANGE OF DATE OF BIRTH

I, Pidathala Lakshmi Devi, wife of Hav (Chefcom) Pidathala Pandu presently residing at Vill: Ayyavaripalle, Po: Nallaguntla, Dist: Prakasam, State: Andra Pradesh, Pin: 523369 declared by an affidavit before the Notary at Markapur on 3/4/2025 that my actual and correct date of birth is 04 May 1987 and same is recorded in my PAN Card and Adhaar Card. But in the service record of my husband an Indian Army No: 4371471P Rank : Hav (Chefcom) Name: Pidathala Pandu, my date of birth is 04/05/1987 and not 24/03/1986.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No : 22/2024

షేక్ మహమ్మద్ అక్బర్ ..వాది
వర్సస్
షేక్ ఖాదర్ వలి ..ప్రతివాది
To,
ప్రతివాది చిరునామా
షేక్ ఖాదర్ వలి తండ్రి షేక్ మహమ్మద్, ఆకవీడు గ్రామం, రాచర్ల మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం రాగోరి పైదావా దాఖలు చేసి మీకు ఎన్నిమార్లు సమన్లు పంపిననూ చేరనందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా ది 17-04-2025న ఉదయం 10-30ని.లకు వాయిదా ఉన్నందున మీరు స్వయంగా కానీ, లేదా మీ వకీలు ద్వారా గాని పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణ లుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్ష మందు సదరు దావాను విమర్శించి తీర్మానించ బడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
వాయిదా తేదీ 17-04-2025

ఇట్లు
కటూరు పోలయ్య,
అడ్వకేట్, గిద్దలూరు,
సెల్ : 8790246499.

దావా సమను
మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
OS No : 264/2024

గొట్టిపాటి సింగయ్య .... వాది
V/s
మువ్వల సుబ్రమణ్యం ..... ప్రతివాది
To
మువ్వల సుబ్రమణ్యం
S/o ఆంజనేయులు, Door No : 12-31,
పర్చూరు (Parchur DMC)

పై నెంబరు దావాలోని వాది మీపై ప్రోనోటు బాకీ రాబట్టుకొను నిమిత్తం దావా దాఖలు చేసి, మీకు దావా సమన్లు ఎన్నిసార్లు పంపిననూ జారీ కానందున, శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము పై నెంబరు దావా మీహాజరు నిమిత్తం ది:24-04-2025నకు వాయిదా అయి ఉన్నది. కావున పైన ఉదహరించిన మీరు పై కోర్టు నందు ది:- 24-04-2025 ఉదయం గం 10:30 ని.లకు హాజరు అయి మీ వాదనను దాఖలు చేసుకొనని యెడల మీ పరోక్షమున తీర్మానము జరుగునని ఇందు మూలముగా తెలియపరచడమైనది.

వాయిదా : ది : 24-04-2025

ఇట్లు
కొల్లా నరేంద్ర కుమార్
వాది తరుపు న్యాయవాది
పర్చూరు
Cell:- 9440638201

మహారాజశ్రీ
మార్కాపురం 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఓ.పి. నెం: 12/2023

రావినూతల అలియాస్ మున్నంగి డాలీ విజయ .... పిటీషనరు
వర్సెస్
రావినూతల కమలాకర్............ రెస్పాండెంటు
టు,
రావినూతల కమలాకర్, తండ్రి: పుల్లయ్య, నివాసం: దాడు వారి వీధి, నెల్లూరు టౌను మరియు జిల్లా.
ప్రస్తుత నివాసం: కేరాఫ్: చల్లగాలి విజయకుమార్ ఇంటి నెం: 2-109, ఎ.బి.ఎం. కాంపౌండు, బేస్తవారిపేట గ్రామం, పోస్టు, మరియు మండలం, పిన్ నెం: 523334, ప్రకాశం జిల్లా.

నోటీసు

పై నెంబరు ఓ.పి. పిటీషన్‌ను ఇందులోని పిటీషనరు విడాకులు పొందు నిమిత్తం తన భర్త అయిన పైన తెలిపిన రెస్పాండెంట్ పైన దాఖలు చేసియున్నది. సదరు ఓ.పి. పిటీషను లోని రెస్పాండెంట్ ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనక ఆలస్యము చేయుచున్నందున కోర్టు వారి ఉత్తర్వుల మేరకు సదరు రెస్పాండెంట్‌కు పత్రికా ప్రకటన ద్వారా నోటీసును జారీ చేయడమైనది. కనుక కోర్టు వారు సదరు రెస్పాండెంట్ కోర్టులో హాజరై తన ఆక్షేపణలు తెలుపుకొను నిమిత్తం సదరు ఓ.పి. పిటీషన్‌ను 24-04-2025వ తేదీకి వాయిదా వేసియున్నారు. కనుక సదరు రెస్పాండెంట్‌కు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల 24-04-2025వ తేదీన ఉదయం 10:30 గంటలకు పై కోర్టులో హాజరై తన ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేని యెడల పై కోర్టు వారు సదరు ఓ.పి. పిటీషన్‌ను రెస్పాండెంట్ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఖండితముగా తెలియ జేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

ఇట్లు
ఐ.నాగేశ్వరరావు, అడ్వకేట్, మార్కాపురం,
ఎస్.వి.నాగేంద్రబాబు, అడ్వకేట్, గిద్దలూరు.

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. 678/2024
in
O.S. 430/2014

గడిదమల్ల నసీబ్ .. పిటిషనర్
వర్సస్
గడిదమల్ల షామీర్ బాబు మరియు ముగ్గురు .. రెస్పాండెంట్స్
టు,
రెస్పాండెంట్ చిరునామా
4వ రెస్పాండెంట్) షేక్ రియాజ్ తండ్రి తెలిదు, వయసు సుమారు 38 సంవత్సరాలు, వడ్రంగి, కోటగడ్డ వీధి, గిద్దలూరు టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పైనెంబరు పిటిషన్ లో పిటిషనర్ పిటిషన్ పరిహారం రాగోరి మీపైగిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో పిటిషన్ దాఖలు చేసినందున, సదరు పిటిషన్ లో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 15వ తేదీ ఏప్రిల్ నెల 2025సం: లో ఉన్నది. మీరు ఈ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్ట్ హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేని చో మీపరోక్షమునందు పిటిషన్‌ను విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
శ్రీ షేక్ యాసిన్ బాషా,
పిటిషనర్ తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. **9346513649**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO: 430/2024

గడిదమల్ల నసీబ్ .. వాది
వర్సస్
గడిదమల్ల షామీర్ బాబు మరియు ముగ్గురు .. ప్రతివాదులు
టు,
ప్రతివాది చిరునామా
4వ ప్రతివాది) షేక్ రియాజ్ తండ్రి తెలిదు, వయసు సుమారు 38 సంవత్సరాలు, వడ్రంగి, కోటగడ్డ వీధి, గిద్దలూరు టౌన్ మరియు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా ప్లైంటు పరిహారం రాగోరి మీపైగిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 15వ తేదీ ఏప్రిల్ నెల 2025 సంవత్సరంలో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేని చో మీ పరోక్షమునందు దావా విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //
గిద్దలూరు
తేదీ : 10-04-2025

ఇట్లు
శ్రీ షేక్ యాసిన్ బాషా,
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం : **9346513649**

కోర్టు వారి సమనులు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, అద్దంకి.
O.S. No. 285/2015

Between :
జూపల్లి ఏడుకొండలు ...... వాది
మరియు
1.పత్తిపాటి సురేష్ మరియు ఇతరులు ....ప్రతివాదులు
To
9వ ప్రతివాది : ఆలోకం నారాయణమ్మ, భర్త లేటు సంజీవరావు.
10వ ప్రతివాది : అలోకం యోగేశ్వరరావు, తండ్రి లేటు సంజీవరావు.
11వ ప్రతివాది: ఆలోకం సురేష్, తండ్రి లేటు సంజీవరావు.
9,10,11 ప్రతివాదుల నివాసం:
ఉప్పుమాగులూరు ఊరు, బల్లికురవ మండలం, బాపట్ల జిల్లా.

7వ ప్రతివాది మరియు ఇతర ప్రతివాదులు పై, వాది అయిన జూపల్లి ఏడుకొండలు అనువారు తమ బాకీ రాబట్టుకొనుటకు, మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు అద్దంకిలో **O.S. No. 285/2015** దావా వేయగా, 7వ ప్రతివాది అయిన ఆలోకం సంజీవరావు **(died)** అనువారికి వారసులైన 9, 10, మరియు 11 ప్రతివాదులైన మీకు అనేక పర్యాయములు దావా సమన్లు పంపినను తీసుకోనకుండా కాలయాపన చేయుచున్నదున కోర్టు వారు మీకు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు సమన్లు జారీ చేయమని ఉత్తర్యులు ఇచ్చియున్నారు. కావున తేది: **28-04-2025** న ఉదయం గం: **10-30** ని: లకు మీరు స్వయంగా గానీ లేక, మీ తరుపున న్యాయవాది గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసుకోనవలయును. లేని యడల సదరు దావాను మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని తెలియజేయదమైనది.

// శ్రీ కోర్టు వారి అనుమతితో //
వాయిదా తేది: 28-04-2025
అద్దంకి
తేది: 10-04-2025

ఇట్లు
నాదెండ్ల దశరథరామయ్య
వాది తరుపు అడ్వకేట్ అడ్వకేట్,
అద్దంకి, బాపట్ల జిల్లా.

అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- రూ.25లక్షల విలువైన 36 బైకులు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డిఎస్‌పి


వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి శ్రీనివాసరావు


పోలీసులు స్వాధీనం చేసుకున్న బైకులు

ప్రజాశక్తి- భట్టిప్రోలు

ముగ్గురు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ.25 లక్షల విలువైన 36 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు రేపల్లె డిఎస్‌పి ఆవుల శ్రీనివాసరావు తెలిపారు. భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేక్ల సమావేశంలో డిఎస్‌పి వివరాలు వెల్లడించారు. తెనాలి మహేంద్ర కాలనీకి చెందిన పుట్ట శివ శంకర్, చెరుకుపల్లి మండలం కనగాల గ్రామానికి చెందిన పీటా నాగబాబు , భట్టిప్రోలు మండలం ఐలవరం గ్రామానికి చెందిన దీపాల తేజ వెంకట శివ నాగ విజయ కుమార్ ముఠాగా ఏర్పడి బైకులను చోరీ చేస్తున్నట్లు తెలిపారు. వీరిపై బాపట్ల, గుంటూరు, నెల్లూరు, ప్రకాశం, కర్నూలు, కష్ణ జిల్లాలతోపాటు తెలంగాణా రాష్ట్రంలో కలిపి మొత్తం 17 కేసులు ఉన్నట్లు తెలిపారు. ఈ క్రమంలో ఎస్‌పి తుషార్ దూడి ఆదేశాల మేరకు రేపల్లె డిఎస్‌పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వేమూరు సిఐ పసుపులేటి వీరాంజనేయులు రేపల్లె రూరల్ సిఐ సురేష్ బాబు సారధ్యంలో భట్టిప్రోలు, చెరుకుపల్లి ఎస్‌ఐ శివయ్య, అనీల్ కుమార్, పోలీసు సిబ్బందితో ప్రత్యేక బందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వారు సిసి కెమెరాల ఆధారంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ప్రధాన నిందితుడు పుట్ట శివశంకర్ ద్విచక్ర వాహనాలను దొంగిలించి వాటిని చెరుకుపల్లి మండలం, కనగాల గ్రామానికి చెందిన పీట నాగబాబు, భట్టిప్రోలు మండలం, ఐలవరం గ్రామానికి చెందిన దీపాల తేజ వెంకట శివ నాగ విజయ కుమార్ ద్వారా దాచిపెట్టినట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని అంతరాష్ట్ర దొంగల ముఠాను అరెస్ట్ చేసి బైకులు స్వాధీనం చేసుకోవడంతో ఉత్తమ ప్రతిభ కనబరిచిన రేపల్లె డిఎస్‌పి, వేమూరు, రేపల్లె రూరల్ సిలు, భట్టిప్రోలు, చెరుకుపల్లి ఎస్‌ఐలు, వారి సిబ్బందిని ఈ సందర్భంగా ఎస్‌పి తుషార్ డూడి ప్రత్యేకంగా అభినందించారు.

పొగాకు తగలబెట్టి..నిరసన

(మొదటిపేజీ తరువాయి)

రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందిమళ్ల రామకోటేశ్వరావు మాట్లాడుతూ ప్రపంచ మార్కెట్లో పొగాకు పంటకు ఇప్పటికీ గిరాకీ బాగానే ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి పొగాకు రైతులను ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో గుడిపాటి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే నల్లబర్లీ పొగాకును పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని కోరారు. ముందుగా మాదాల అంజయ్య బిల్డింగ్ వద్ద నుంచి మసీదు సెంటర్ మీదుగా శోభన్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు మాదాల అంజయ్య, అన్నం ఆదియ, బండి సాంబయ్య, జరుగుల హరిబాబు, బాచిన హనుమంతరావు, ముప్పరాజు శ్రీను, కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి నల్లతోటి భాను ప్రసాద్, ఇంకొల్లు మండలంలోని కొనికి భీమవరం, హనువాజిపాలెం, దుద్దుకూరు, కారంచేడు మండలంలోని జరుగవారిపాలెం, చమటపాడు తదితర గ్రామాల రైతులు పాల్గొన్నారు.

వెట్టిచాకిరీ చేయించిన వ్యక్తులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

చేయించుకుని అమ్మకాలు చేసిన వారిపైన ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని కోరారు. కార్మికశాఖ అధికారులు బాండెడ్ లేబర్ చట్టం ప్రకారం చెన్ను అస్విస్వరరావు అనే అతనికి రూ.6 లక్షలు ఫైన్ వేసినట్లు చెప్తున్నారని, అలానే గత 15 సంవత్సరాల నుండి పని చేయించుకున్న మిగిలిన ముగ్గురికి కూడా ఫైన్ వేయాలన్నారు. ఫైన్ డబ్బులు బాధితులకు చేరటానికి సమయం పడుతుందని, కావున తక్షణ సాయంగా ప్రభుత్వం సాంఘిక సంక్షేమశాఖ ద్వారా లేదా ప్రత్యేకంగా వెట్టిచాకిరీకి గురైన కుటుంబాలకు తక్షణం రూ.2 లక్షల తక్షణ సాయం అందజేయాలన్నారు. బొబ్బర్లంక ఎస్టీ కాలనీలో 46 కుటుంబాలు వారు ఉన్నారని, ఏ కుటుంబాలు ఎక్కడ వెట్టిచాకిరీకి గురయ్యారనే వివరాలు ఆర్డీవో స్థాయి అధికారి ద్వారా పూర్తి సమాచారం సేకరించి, ఈ కుటుంబాలన్నింటికీ రక్షణ కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా లేబర్ కమిషనర్, పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు అన్ని విధాలా న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం, కెవిపిఎస్, ఐద్వా నాయకులు కెవి.లక్ష్మణరావు, కె.ఆశీర్వాదం, డి.అగస్టిన్, కె.నాంచారమ్మ, జి.దానియేలు తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సాధికార సారథులను నియమించాలి

వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

ప్రజాశక్తి- భట్టిప్రోలు

టిడిపి మండల విస్తతస్థాయి సమావేశం స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండప లో గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు, వంగ సాంబిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనంద బాబు మాట్లాడుతూ వేమూరు నియోజకవర్గంలో అనుకున్న దానికంటే సభ్యత్వ నమోదు ఎక్కువ స్థాయిలో జరిగిందన్నారు. పార్టీ ఆదేశాల మేరకు ప్రతి 60 మంది ఓటర్లకు కుటుంబ సాధికార సారథులను నియమించుకోవాలన్నారు. రాబోవు రోజుల్లో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలను నియమించుకోవాల్సి ఉందన్నారు. ఈ కమిటీలలో ఎవరికైనా పదవి కావాలి అని కోరుకుంటే వారు తప్పనిసరిగా కుటుంబ సాధికార సారథిగా ఉండాలన్నారు. ఈ సందర్భంగా మైలవరం గ్రామంలో పైడమ్మ దేవస్థానం ఎదురుగా ఎప్పటినుండో నివాసం ఉటున్న మూడు గిరిజన కుటుంబాలకు దేవాదాయశాఖ అధికారులు ఖాళీ చేయాలని నోటీసులు జారీ చేశారని, ఇప్పటికిప్పుడు ఖాళీ చేయటానికి తమకు ఎక్కడా స్థలాలు లేవని, తమను ఆదుకోవాలని కోరుతూ బాధిత కుటుంబాలు ఎమ్మెల్యే ఆనందబాబుకు వినతిపత్రం అందజేశారు. సమస్యను పరిష్కరించి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే వారికి భరోసా నిచ్చారు కార్యక్రమంలో టిడిపి నాయకులు తూనుగుంట్ల సాయిబాబా, వై.కరుణ శ్రీనివాసరావు, కుక్కల వెంకటేశ్వరరావు, బట్టు మల్లికార్జున్ రావు, మోటరు పుణ్య శ్రీనివాసరావు బూత్, యూనిట్ ఇన్‌ఛార్జులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి కార్మికుల గేట్ సమావేశం

ప్రజాశక్తి-అద్దంకి

తమ న్యాయమైన సమస్యల పరిష్కారమయ్యే వరకూ కార్మికులు పోరాడుతూనే ఉంటారని నేషనల్ మజ్దూర్ యూనియన్ సెక్రటరీ అనపర్తి వందనం బాబు తెలిపారు. స్థానిక ఆర్‌టిసి గ్యారేజ్ ఎదుట ఏపీ పిటిడి నేషనల్ యూనిట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గేట్ సమావేశం నిర్వహించారు. . ఈ సందర్భంగా వందనం బాబు మాట్లాడుతూ ఉద్యోగుల భద్రత సర్క్యూలర్ ను వెంటనే అమలు చేయాలన్నారు. అక్రమ సస్పెన్షన్లు, అక్రమ రిమూవల్స్‌ను వెంటనే ఆపాలన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలన్నారు. గ్యారేజీ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ట్రెజరర్ అంజి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రహమతుల్లా, ఆర్‌టిసి కార్మికులు, నాయకులు, డిపో ఎంఎంయు ఉద్యోగులు పాల్గొన్నారు.

హైస్కూల్‌లో భోజనశాల ప్రారంభం

ప్రజాశక్తి- పంగులూరు

మండల పరిధిలోని కొండమంజులూరు గ్రామంలో పిఎం శ్రీ ఎస్ఆర్‌జెఆర్ వై ఉన్నత పాఠశాలలో" సింహపురి ఎక్స్‌ప్రెస్ హైవే మరియు ఇంటరైజ్ సంయుక్తంగా కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పథకంలో భాగంగా నిర్మించిన విద్యార్థుల భోజనశాలను గురువారం ప్రారంభించారు. సుమారు 15 లక్షలు రూపాయల విరాళంతో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన భోజనశాలను నిర్మించారు. అందులో విద్యార్థులు కూర్చుని భోజనం చేయడానికి వీలుగా స్టీల్ బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ భోజనశాలను సింహపురి ఎక్స్‌ప్రెస్ హైవే ప్రాజెక్టు హెడ్ శివకుమార్, ఆపరేషన్ మేనేజర్ ఆనంద్ సింగ్, రౌండ్ టేబుల్ ఇండియా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధి వెంకటేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇమ్మడిశెట్టి అనిత, గ్రామ పెద్ద చింతల సహదేవుడు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు ఇమ్మడిశెట్టి అనిత అధ్యక్షత వహించారు. అనంతరం పాఠశాలకు మంచి అధునాతన భోజనశాలను ఏర్పాటు చేసిన సింహపురి ఎక్స్ప్రెస్ హైవే ఆపరేషన్ మేనేజర్ ఆనంద్ సింగ్‌ని పాఠశాల పక్షాన సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ గోలి సంధ్యారాణి, సింహపురి ఎక్స్‌ప్రెస్ హైవే సీనియర్ మేనేజర్ కోటేశ్వరావు, బొల్లాపల్లి టోల్‌గేట్ ప్రతినిధది నరసింహారావు, గ్రామ నాయకుడు బత్తులవెంకటరావు, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బత్తుల రామకోటిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బైకును ఢీకొన్న టిప్పర్.. ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-అద్దంకి

టిప్పర్ బైకును ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన అద్దంకి పట్టణంలోని మార్కెట్ యార్డ్ సమీపంలో గురువాం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో మండల పరిధిలోని కొంగపాడు గ్రామానికి చెందిన కరి నాగేశ్వరరావు, కరి సాంబశివరావు గాయపడ్డారు. క్షతగాత్రులు బైకుపై అద్దంకి వస్తున్నారు. మార్కెట్ యార్డు సమీపంలోకి వచ్చేసరికి బైకును టిప్పర్ ఢీకొంది. దీంతో వారికి గాయాలయ్యాయి. ప్రమాదం గురించి స్థానికులు 108 వాహన సిబ్బందికి సమాచారం అందించారు. క్షతగాత్రులను ఇఎంటి హరిబాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం కరి నాగేశ్వరరావును మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న టిప్పర్

ప్రజాశక్తి- కారంచేడు

విద్యుత్ స్తంభాన్ని టిప్పర్ ఢీకొన్న ఘటనలో తృటిలో ప్రమాదం తప్పింది. ఈ ఘటన కారంచేడు నుంచి ఆదిపూడి రోడ్డులో గురువారం చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. చీరాల నుంచి కారంచేడుకు ఇసుకతో వచ్చిన టిప్పర్ ఆదిపూడి కి వెళ్లే డొంక రోడ్డులో విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. దీంతో కరెంటు స్తంభం పక్కకు ఒరిగిపోయింది. తృటిలో ప్రమాదం తప్పింది. టిప్పర్ డ్రైవర్, క్లీనర్ ప్రమాదం నుంచి క్షేమంగా బయట పడ్డారు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ ఎఇ రాంబాబు సంఘటన స్థలానికి చేరుకొని విద్యుత్ సరఫరాను నిలుపుదల చేయించారు. వివాహన యజమానులపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు ఎఇ తెలిపారు. ఒరిగిన విద్యుత్ స్తంభానికి మరమ్మతులు చేపట్టి విద్యుత్ సరఫరాను పునరుద్దిస్తామని ఎఇ తెలిపారు. ఎఇ వెంట లైన్‌మెన్ సుబ్బారావు, లైన్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి- ఇంకొల్లు

ఓ యువకుడు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన మండల పరిధిలోని భీమవరం గ్రామంలో పొలాలలో గురువారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గొర్రెల కాపరులు మేత కోసం జీవాలనుకోట శేషయ్య కుంట వైపు తోలు కెళ్లారు. అక్కడ ఓ చెట్టుకు వేళాడుతూ యువకుడి మృత దేహం కనిపించింది. ఈ విషయం గురించి సమాచారాన్ని గ్రామస్తులకు చేరవేశారు. గ్రామస్తులు ఘటనా స్థలానికి చేరుకొని యువకుడు పోలూరు మహేష్(27)గా గుర్తించారు. మృతుడి తండ్రి ఆంజనేయులు ఫిర్యాదు మేరకు ఇంకొల్లు ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేశారు. పోస్టు మార్టం నిమిత్తం మృతదేహాన్ని చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. మహేష్ మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

ఖాతాదారులను ఒత్తిడి గురిచేస్తే చర్యలు : డిఎస్‌పి

ప్రజాశక్తి- చీరాల

మైక్రో ఫైనాన్స్ ద్వారా నగదు తీసుకున్న ఖాతాదారులను చెల్లింపు విషయంలో ఒత్తిడి, ఇబ్బందులకు గురి చేస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి మెయిన్ హెచ్చరించారు. స్థానిక ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌లో డిఎస్‌పి మొహమ్మద్ మొయిన్ ఆధ్వర్యంలో ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు, మైక్రో ఫైనాన్స్ సిబ్బందితో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ మైక్రో ఫైనాన్స్ నుంచి డబ్బులు తీసుకొని నగదు చెల్లింపులో కొంతమేర ఆలస్యమైతే ఖాతాదారుల ఇళ్లకు వెళ్లి ఫైనాన్స్ సిబ్బంది బెదిరించి ఒత్తిడికి గురి చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్, రూరల్ సిఐలు సుబ్బారావు,శేషగిరిరావు, ఎస్ఐ రాజ్యలక్ష్మి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఎంఎం.కొండయ్య

చలివేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి- చీరాల

వేసవిలో రాకపోకలు సాగించే వారి దాహార్తి తీర్చేందుకు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రజల వినియోగించుకోవాలని ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య తెలిపారు. స్థానిక రామాపురం వెళ్లే దారిలో మన్యం ఫ్రైడ్ అపార్ట్మెంట్స్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రం చలివేంద్రాన్ని ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలు ఈ చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అక్కయ్యపాలెం పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

పర్చూరు : వేసవి నేపథ్యంలో రెవెన్యూ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తహశీల్దారు బ్రహ్మయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తహశీల్దారు మాట్లాడుతూ రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, కార్యాలయానికి వచ్చే ప్రజలు చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని చెప్పారు. వేసవిలో ప్రయాణం చేసేటప్పుడు ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వడదెబ్బకు గురి కాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిటి సుధారాణి, విఆర్ఒలు, వై.శ్రీనివాసరావు, గోవిందరెడ్డి, శిరీష , కవిత సిబ్బంది పాల్గొన్నారు.

సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి - బాపట్ల

ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ చేతుల మీదుగా గురువారం అందజేశారు. బాపట్ల మండలం కొండబొట్లవారి పాలెంకు చెందిన తోటకూర నాగమణి కి రూ.2,00,000, పల్లా సామ్రాజ్యంకు రూ.81084, నూతక్కి వీరయ్యకు రూ.47,726, చెరువు జమ్ములపాలెంకు చెందిన మెట్ల శివనాగేశ్వరమ్మ రూ.94,913, పిన్నిబోయినవారి పాలెం మద్దిబోయిన పెద్ద వెంకటేశ్వర్లు రూ.81,000, నక్కల వెంకట్రావు రూ.61,913, ఇందేటి గోపి కుమార్ యాదవ్ రూ.38,614, దబ్బుకూటి సామ్రాజ్యం రూ.31,784 చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

14 మంది ఉద్యోగాలకు ఎంపిక

ప్రజాశక్తి - చీరాల

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతోపాటు వారి అభివృద్ధికి ఉన్నత ఉద్యోగాలకు తమ కళాశాల అహర్నిశలు కృషి చేస్తున్నట్లు చైతన్య భారతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సోమేశ్వరరావు అన్నారు. స్థానిక చైతన్య భారతి డిగ్రీ కళాశాలలో తతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ప్రముఖ సాఫ్ట్వేర్ కంపెనీలు టిసియస్, విప్రో, ఇన్ఫోసిస్, డెలాయిట్ కంపెనీల ఆధ్వర్యంలో గురువారం ప్రాంగణ నిర్వహించారు. ఈ సందర్భంగా మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి కంపెనీల ప్రతినిధులు నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రాంగణ ఎంపికల అధికారి ముంగర రాంబాబు, కళాశాల యాజమాన్యం సురేష్, ఉమాన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారుకు విఆర్ఎల వినతి

ప్రజాశక్తి -యద్దనపూడి : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల రెవెన్యూ సహాయకులు తహశీల్దారు రవి కుమార్కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విఆర్ఎలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తరహాలోనే మన రాష్ట్రంలోనూ పేస్కేలు అమలు చేయాలన్నారు. నామిని విఆర్ఏ లను రెగ్యులర్ చేయాలని కోరారు. అర్హత కలిగిన విఆర్ఎలకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ఎలు మస్తాన్, కరీముల్లా, వెంకటేశ్వర్లు, కిషోర్,మాధవి తదితరులు పాల్గొన్నారు.

ఫైవ్స్టార్ ఫైనాన్స్ కంపెనీ సిబ్బందిపై

అట్రాసిటీ కేసు నమోదు చేయాలి : సిపిఎం

బాధిత కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

ఫైవ్స్టార్ బిజినెస్ ఫైనాన్స్ ప్రైవేట్ కంపెనీ సిబ్బంది వేధింపులకు బలైన పార్వతిబాయి కుటుంబాన్ని ఆదుకోవాలని, బాధ్యులపై ఎస్సి,ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, బాధిత కుటుంబానికి కంపెనీ ద్వారా రూ. 25 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. గత రెండు రోజుల క్రితం భట్టిప్రోలు మండలం వెల్లటూరు చెన్నకేశవ కాలనీలో ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ వాళ్ల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్య చేసుకున్న బాణావతి పార్వతి బాయి కుటుంబ సభ్యులను సిపిఎం బందం గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు టి. కృష్ణమోహన్, భట్టిప్రోలు మండల కార్యదర్శి జి. సుధాకర్ ఎదుట మృతిరాలి కుటుంబ సభ్యులు బోరున విలపించారు. ఘటనకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఫైవ్స్టార్ ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీ సిబ్బంది గతేడాది పార్వతి బాయి ఇంటిని తాకట్టు పెట్టుకొని రూ.3 లక్షల ఇస్తామని చెప్పారన్నారు. చివరకు రూ.2 లక్షలు మాత్రమే ఇచ్చారన్నారు. అప్పటి నుంచి పార్వతిబాయి అధిక వడ్డీతో కిస్తీలు కడుతున్నట్లు తెలిపారు. ఒకటి, రెండు సందర్భాల్లో డబ్బులు లేని నేపథ్యంలో కంపెనీ వాళ్ళు పార్వతిబాయిని తీవ్ర ఇబ్బందులకు గురిచేసినట్లు పేర్కొన్నారు. గతేడాది ఓ సారి డబ్బులు లేవని చెప్పడంతో కంపెనీ సిబ్బంది పార్వతిబాయిపై భౌతికంగా దాడి చేయడంతో ఆమె వేలు విరిగిపోవడంతో హాస్పిటల్లో చికిత్స పొందినట్లు తెలిపారు. డబ్బులు కట్టలేదని ఇంట్లోని ఫ్రిజ్, సామాగ్రిని తీసుకెళ్లినట్లు తెలిపారు. మొత్తం బాకీ ఎంత చెల్లించాలని అడిగితే రెండు లక్షలకు ఏడు సంవత్సరాలు పాటు మొత్తం ఆరు లక్షలకు పైగా కట్టాలని కంపెనీ వారు చెప్పారన్నారు. ఈ క్రమంలో గత రెండు రోజుల క్రితం ఇంటికి వచ్చి డబ్బులు కట్టాలని డిమాండ్ చేస్తూ పార్వతి బాయిపై భౌతిక దాడి చేసి ఇంట్లోని సామాన్లు బయట పడవేసినట్లు తెలిపారు. దీంతో అవమానం భరించలేక పార్వతిబాయి ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ డబ్బులు కట్టకపోతే కోర్టు ద్వారా చూసుకోవాలే తప్ప భౌతికంగా దాడి చేయడం దారుణమన్నారు. భట్టిప్రోలు మండలంలోనే కాక ,జిల్లాలోని అనేక ప్రాంతాల్లో ఫైవ్ స్టార్ కంపెనీ బాధితులు చాలామంది ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రైవేటు మైక్రో ఫైనాన్స్ కంపెనీలు పట్ల కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. పార్వతి బాయి కేసు విషయంలో రెవెన్యూ, పోలీస్ అధికారులు బాధిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా వ్యవహరించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఫైవ్ స్టార్ కంపెనీ సిబ్బందిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేయాలన్నారు. బాధిత కుటుంబానికి రూ.25 లక్షల నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి. వెంకటరామయ్య, పి. మనోజ్ ,ఎం. సత్యనారాయణ ,జి.నాగరాజు పాల్గొన్నారు.


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజల ఆరోగ్య సంరక్షణే లక్ష్యం

ప్రజాశక్తి-బాపట్ల : జిల్లాలోని ప్రజల ఆరోగ్య సంరక్షణ సమాచార వ్యవస్థను పకడ్బందీగా రూపొందించాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి ఎస్ .విజయమ్మ తెలిపారు. బాపట్ల ఏరియా ఆసుపత్రి సమావేశ మందిరంలో హెచ్ఎంఐఎస్ , ఆర్సిహెచ్ కార్యక్రమ నిర్వహణపై జిల్లా టిబిటిసికి సంబంధించిన శిక్షణా కార్యక్రమం గురువారం నిర్వహించారు. విజయమ్మ మాట్లాడుతూ ఆరోగ్య సంరక్షణపై పూర్తిస్థాయిలో అర్థమయ్యే విధంగా లక్ష్యాలను సాధించే విధంగా వైద్య అధికారులు సిబ్బంది అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సమావేశంలో స్టేట్ సర్వెలెన్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మౌనిక , డిపిఎంఒ డాక్టర్ భూషణం, డిఇఒ మనోజ్, ఎన్ సిడిపిఒ లలిత రాజేశ్వరి,ఎస్ఒ వేణు, డిపిఒ ప్రేమ పావని ,సిహెచ్ఒ మల్లికార్జున రావు , పిహెచ్ సి వైద్యాధికారులు పాల్గొన్నారు.


ఎంపిడిఒకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఉపాధి కూలీలకు

బకాయి వేతనాలు చెల్లించాలని వినతి

ప్రజాశక్తి- అద్దంకి

ఉపాధి హామీ పనులు చేసిన కూలీలకు ఏడు వారాల బకాయి వేతనాలు వెంటనే మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ డిమాండ్ చేసింది. కూలీలకు బకాయి వేతనాలు చెల్లించాలని కోరుతూ ఎంపిడిఒకు శు క్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండల పరిధిలో గత ఆర్థిక సంవత్సరంలో 6 వారాలు, ఈ ఏడాది 2 వారాల వేతనం పెండింగ్లో ఉన్నట్లు తెలిపారు. పెండింగ్ వేతనాన్ని వెంటనే మంజూరు చేయాలన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కూలీలకు ఉపాధి పనులు కల్పించాలన్నారు. కూలీలకు ప్లేపవులు ఇవ్వాలన్నారు. వేసవి అలవెన్సులు మంజూరుచేయాలన్నారు. పని ప్రదేశాల్లో మంచినీరు, మజ్జిగ సరఫరా చేయాలన్నారు. ఏడాదికి 200 రోజులు పని దినాలు కల్పించాలన్నారు. రోజు వేతనం రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కొమరగిరి హనుమంతరావు, ఎం. సుబ్బారావు,ఎం.శివయ్య పాల్గొన్నారు.

అమరవీరులకు ఘన నివాళి

ప్రజాశక్తి- కొల్లూరు

లంక భూముల పోరాటంలో చల్లపల్లి జమీందారికి వ్యతిరేకంగా 1947లో దున్నేవానికే భూమి కావాలని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తుపాకీ గుళ్ళకు గుండెలు ఎదురు చూపి ప్రాణాలు పణంగా పెట్టిన బావిరెడ్డి వియమ్మ, సనక సుబ్బారావు, మత్తే సుబ్బారావు, తాడిశెట్టి వెంకటేశ్వర్లుకు ఘన నివాళులర్పించారు. మండల పరిధి గాజులంక గ్రామంలోని అమరవీరుల స్తూపం వద్ద సిపిఎం నాయకులు గురువారం జెండా ఆవిష్కరణ చేసి అమర వీరులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి వేములపల్లి వెంకట రామయ్య మాట్లాడుతూ గత 78 సంవత్సరాల క్రితం చల్లపల్లి జమీందారికి వ్యతిరేకంగా పోరాటం నడిపి పేదల పక్షాన నిలిచిన వీరనారి వీయమ్మ అని తెలిపారు.పంతగాని నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్నా, పేదల బతుకులు మారడం లేదని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల పేరుతో వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను గాలికి వదిలేసిందన్నారు. తొలుత సిపిఎం సీనియర్ నాయకులు సనక అగ్గి రామయ్య అమరవీరుల స్తూపానికి పూలమాలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ నాయకులు బొనిగల సుబ్బారావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

15న పొగాకు రైతుల రాస్తారోకో

ప్రజాశక్తి- ఇంకొల్లు

ప్రభుత్వం, ఉన్నతాధి కారులు, వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి నల్లబర్లీ పొగాకును కొన గోలు చేయకుండా ఇలాగే తాత్సారం చేస్తే ఈ నెల 15న రాస్తారోకో చేపట్టనున్నట్లు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందిమళ్ళ రామకోటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, జి. నాగిరెడ్డి తెలిపారు. ఇంకొల్లులోని మాదాల అంజయ్య భవనంలో నల్లబర్లీ పొగాకు కొనుగోలుపై గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నల్లబర్లీ పొగాకు సాగు చేసిన రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నల్లబర్లీ పొగాకు కొనుగోలు చేయక పోతే 15న రాస్తారోకో నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. మండల పరిధిలోని కొనికి, కట్టావారిపాలెం, పూసపాడు అడ్డరోడ్డు వద్ద రాస్తారోకోలు నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న రామకోటేశ్వరరావు



మాట్లాడుతున్న కెఎఫ్.బాబు

రిమ్స్‌లో మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలి

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఒంగోలు రిమ్స్ వైద్యశాలలో మౌలిక సదుపాయాలు మెరుగుపరిచి, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి స్థాయిలో అభివద్ధి పరచాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేసింది. గురువారం నాడు స్థానిక ఎల్‌బిజి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కెఎఫ్ బాబు మాట్లాడారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి మెరుగైన వైద్యం కోసం అధిక సంఖ్యలో రిమ్స్ వైద్యశాలకు వచ్చే పేషెంట్లు సరైన వైద్యసేవలు అందక, వసతులు లేక ఇక్కట్లు పడుతున్నారని చెప్పారు. తాగునీటి సౌకర్యం కూడా సరిగా లేదని,వార్డుల్లో మరుగుదొడ్ల సమస్య తీవ్రంగా ఉందన్నారు. కాగా ఆసుపత్రి వచ్చే పేదలు భోజనం కోసం ఇబ్బందులు పడుతున్నారని రిమ్స్ ఆవరణంలో 'అన్న క్యాంటీన్' ఏర్పాటు చేయాలని కోరారు. కలెక్టర్ చొరవ చూపి చర్యలు చేపట్టాలన్నారు. శుక్రవారం నాడు 'క్యాథ్ ల్యాబ్' ప్రారంభించనున్న వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, జిల్లా మంత్రి డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయ స్వామి రిమ్స్‌లో నెలకొన్న సమస్యలపై అధికారులతో సమగ్రమైన సమీక్షలు జరిపి పరిష్కారం చేయాలని కోరారు. సమావేశంలో డివైఎఫ్ఐ నగర అధ్యక్ష, కార్యదర్శులు పి.కిరణ్, వై.దానియేలు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

- పిజిఆర్ఎస్ వినతులపై చర్యలు
- రెగ్యులరైజేషన్ స్కీం-2025 ప్రక్రియ వేగవంతం
- అధికారులకు కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్అన్సారియా



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో లక్ష్మీప్రసన్న

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

క్షేత్ర స్థాయిలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఏ.తమీమ్అన్సారియా ఆదేశించారు. స్థానిక పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో కలెక్టర్ తమీమ్అన్సారియా, సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణతో కలసి ఆర్డీఒలు, తహశీల్దార్లు, మండల సర్వే యర్లతో సమావేశమై రెవెన్యూ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుం డటంతో క్షేత్ర స్థాయిలో పరిష్కారం కోసం వచ్చిన రెవెన్యూ సమస్యల వివరాలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై గ్రామాల వారీగా మండల యాక్షన్ ప్లాన్ ను రూపొందించాలని తహశీల్దార్లను ఆదేశించారు. రెవెన్యూ సదస్సులు, పిజిఆర్ఎస్ లో వచ్చిన రెవెన్యూ అంశాలకు సంబంధించిన అర్జీల పరిష్కారానికి తహశీల్దార్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రెవెన్యూ సదస్సులు, పీజీఆర్ఎస్ లో వచ్చిన వినతలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఆ సమస్యను పరిశీలించి, పిటిషన్‌దారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి వారి సమస్యను పరిష్క రించడానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించాలని తెలిపారు. సమస్య పరిష్కారం వీలు కాకపోతే ఏ కారణం చేత పరిష్కారం వీలు కాదో లబ్దిదారునికి స్పష్టంగా తెలియ చేయాలన్నారు. సమ స్యలు పరిష్కారం సకాలంలో చూపాలని సూచించారు. రెగ్యులరైజేషన్ స్కీం 2025 ప్రక్రియ పై తహశీల్దార్లు ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ఈ సందర్భంగా మండలాల వారీగా వున్న రెవెన్యూ సమ స్యల వివరాలను సంబంధిత తహసిల్దార్ నుండి కలెక్టర్ ఆడిగి తెలుసుకున్నారు. సమావేశంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డిఓ కె.లక్ష్మిప్రసన్న, జిల్లాలోని అన్ని మండల తహశీల్దార్లు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

నేడు బీసీ లబ్ధిదారులకు రుణాల పంపిణీ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

బీసీ కార్పొరేషన్ ద్వారా శుక్రవారం నాడు రుణాలు పంపిణీ చేయనున్నట్లు బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వెంక టేశ్వరరావు పేర్కొన్నారు. ఆయన శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ జిల్లాకు కేటాయించిన 2069 యూనిట్లకు సంబంధించి తొలిదశలో 607 యూనిట్లు గ్రౌండ్ చేసినట్లు వివరించారు. ఈ 607 యూనిట్లు శుక్రవారం నాడు స్థానిక అంబేద్కర్ భవన్‌లో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ద్వారా పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ఫైనాన్స్ కంపెనీ ఆగడాలు అరికట్టాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి-బాపట్ల

పేదల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ ఫైనాన్స్ కంపెనీలు రిజర్వ్ బ్యాంక్ నిబంధనలకు విరుద్ధంగా అప్పులు ఇచ్చి వారి ప్రాణాలు బలిగొంటున్నాయని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య విమర్శించారు. గురువారం నాడు స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య ప్రజాసంఘాల కార్యా లయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లా డారు. జిల్లాలో భట్టిప్రోలు మండలం వెల్లటూరులోని చెన్నకేశవ నగర్ కాలనీకి చెందిన బాణావత్ పార్వతి తీసుకున్న అప్పునకు కిస్తీలు కట్టలేదన్న కారణంతో నిబంధనలకు విరుద్ధంగా తనఖా పెట్టిన ఇంటికి తాళం వేయడంతోనే పార్వతి మనస్తాపంతో మతి చెందార న్నారు. ప్రైవేటు ఆర్థిక సంస్థల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోయిందన్నారు. జిల్లాలో అనేక చోట్ల ప్రైవేటు ఆర్థిక సంస్థలు అధిక వడ్డీలకు అప్పులు ఇచ్చి వారిని వివిధ రకాలుగా వేధిస్తూ మానసిక హింసకు గురి చేస్తున్నాయన్నారు. అదేవిధంగా గతంలో పంగులూరు మండలం బైట మంజులూరు, నార్నెవారిపాలెంలో గ్రామాల్లో ప్రైవేట్ ఫైనాన్స్ వేధింపులకు తాళలేక పోలీస్ స్టేషన్లో కేసులు పెట్టి.. బాధితులు గ్రామాలు వదిలి వెళ్లిన దాఖలాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం పేదలకు కట్టించి ఇచ్చిన గహాలను, అసైన్డ్ భూములను తాకట్టు పెట్టుకొని వాటిపై అప్పులు ఇచ్చి రిజర్వ్‌బ్యాంక్ నిబంధనలకు విరుద్ధంగా వసూళ్ళకు తెగబడి.. వారిని అనేక రకాలుగా హింసిస్తున్నారన్నారు. పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఫైనాన్స్ కంపెనీల ఆగడాలను అరికట్టాలని కోరారు. సమావేశంలో పార్టీ నాయకులు బి.కొండయ్య పాల్గొన్నారు.

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు గ్రీన్‌సిగ్నల్

నేటి నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులకు అవకాశం

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ (షెడ్యూల్డ్ కులాల) కార్పొరేషన్ ద్వారా రుణాలు అందించేందుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్థిక సహాయం అందించేందుకు మార్గ దర్శకాలను జారీ చేసింది. అందులో భాగంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రకాశం జిల్లాకు 1305 యూనిట్లకు సుమారు రూ. 54.61 కోట్లు కేటాయించింది. ప్రభు త్వం ఈ నెల 11 జ్యోతి బాపూలె జయంతి సందర్భంగా శుక్రవారం నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను సులభతరం చేయడానికి 'ఓబీఎంఎంఎస్' (ఆన్‌లైన్ బెనిఫిషియరీ మేనేజ్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్)పోర్టల్‌ను ఉపయోగించనున్నారు. రూ 54.61 కోట్లు విలువైన పథకాల అమలుకు సంబందించి జిల్లా యూనిట్ గా పరిగణనలోకి తీసుకొని లబ్ధిదారులకు అందించేలా ప్రణాళికలు రూపొందించింది.

వేతన బకాయిలు చెల్లించాలి..

మెప్మా ఆర్‌పి ఉద్యోగుల సంఘం డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

మెప్మాలో పనిచేస్తున్న రీసోర్స్‌పర్సన్స్ వేతన బకా యిలు చెల్లించాలని, వారి సమస్యలు పరిష్కరించాలని ఏపి మెప్మా ఆర్‌పి ఉద్యోగుల సంఘం (సిఐటియు) డిమాండ్ చేసింది. శుక్రవారం నాడు స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆ సంఘ జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. సంఘ నేత నయోమి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సంఘ గౌరవ అధ్యక్షురాలు కల్పన మాట్లాడుతూ మెప్మాలో పనిచేస్తున్న రిసోర్స్ పర్సన్ల రెండు నెలల వేతన బకాయిలు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి రాజ్యలక్ష్మి, రాహేలమ్మ, విజయలక్ష్మి, పద్మ, సుజాత, రమణ, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

'హృదయ' వేదన తీరినట్టే.!

- జిజిహెచ్‌లో అందుబాటులో క్యాథ్‌ల్యాబ్ సేవలు
- రూ.6 కోట్లతో ఏర్పాటు చేసిన ప్రభుత్వం
- అందుబాటులో యాంజియోగ్రామ్, తదితర వైద్య సదుపాయాలు
- నేడు ప్రారంభించనున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి



ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలోని హృద్రోగులకు నిజంగా శుభవార్తే. ప్రైవేట్ హాస్పిటల్స్‌లో వేలకు వేలు చెల్లించి చేయించుకునే గుండె పరీక్షలు ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల(జిజిహెచ్)లో అందుబాటులోకి రానున్నాయి. హృద్రోగ సంబంధిత వ్యాధుల నివారణకు రూ.6 కోట్లతో ఏర్పాటు చేసిన వైద్య సదుపాయాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. జిజిహెచ్‌లో ఏర్పాటు చేసిన క్యాథ్ ల్యాబ్‌ను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం ప్రారంభించనున్నారు.

గుండె సంబంధిత వ్యాధుల నివారణ కోసం జిల్లా ప్రజలు గుంటూరు, విజయవాడ, హైదరాబాద్‌కు వెళ్ళాల్సిన పరిస్థితులు గతంలో ఉండేవి. ప్రస్తుతం ఒంగోలులో ప్రభుత్వ సర్వజన వైద్యశాల (జిజిహెచ్)లో క్యాథ్ ల్యాబ్ ఏర్పాటుతో ఈ సేవలు లభించనున్నాయి. యాంజియోగ్రామ్, స్టంట్ ఇన్‌ప్లాంటేషన్ వంటి ఖరీదైన వైద్యసేవలు ఇక నుంచి జిజిహెచ్‌లో అందుబాటులోకి రానున్నాయి. గుండె ఆపరేషన్లను సైతం జిజిహెచ్‌లో నిర్వహించే విధంగా అత్యాధునిక వైద్య పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. ఇందుకోసం రూ.6 కోట్ల విలువైన క్యాథ్ ల్యాబ్ ఏర్పాటయింది. గతంలో జిజిహెచ్‌లో గుండెకు సంబంధించిన వైద్యసేవలు పూర్తిస్థాయిలో లభించలేదు. యాంజియోగ్రామ్, యాంజియో ప్లాస్ట్ గుండెకు స్టంట్ వంటి సేవలు పొందాలంటే ప్రైవేటు వైద్యశాలల్లో లక్షల్లో ఖర్చు చేయాల్సిందే. ఇక నుంచి ఆ పరిస్థితి లేకుండా క్యాథ్ ల్యాబ్ సేవలు జిజిహెచ్‌లోనే పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొచ్చారు.

ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల(జిజిహెచ్)లో ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ కె.వెంకటేశ్వరరావు గుండె సంబంధిత వైద్యసేవలను అందిస్తున్నారు. జిజిహెచ్‌లో క్యాథ్ ల్యాబ్ పనితీరు పరిశీలించేందుకు ఇప్పటి వరకు 50 వరకు యాంజియో గ్రామ్, కొన్ని స్టంట్ ఆపరేషన్లు నిర్వహించారు. క్యాథ్ ల్యాబ్ నిర్వహణను కార్డియాలజిస్ట్‌తో పాటు నలుగురు టెక్నీషియన్లు, ఐదుగురు స్టాఫ్ నర్సులు, ఒక మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షించనున్నారు.

క్యాథ్ ల్యాబ్ సేవలు వినియోగించుకోండి

డాక్టర్ టి.జమున, జిజిహెచ్ సూపరింటెండెంట్



ఒంగోలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఏర్పాటు చేసిన క్యాథ్ ల్యాబ్ సేవలను జిల్లా ప్రజలు వినియోగించుకోవాలి. యాంజియోగ్రామ్, యాంజియో ప్లాస్టీ, స్టంట్ ఇన్‌ప్లాంటేషన్‌తో పాటు ఇతర గుండె సంబంధిత వ్యాధులకు పేద ప్రజలకు ఉచితంగా వైద్య సేవలందిస్తున్నాం. క్యాథ్ ల్యాబ్‌ను రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం ప్రారంభించనున్నారు.

హార్ట్ పేషెంట్లకు మెరుగైన వైద్యం

డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, కార్డియాలజిస్ట్, జిజిహెచ్, ఒంగోలు



ఇటీవల కాలంలో గుండెపోటు మరణాలు అధిక మయ్యాయి. సామాన్యులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ఖరీదైన వైద్యాన్ని ఉచితంగా అందుబాటులోకి తీసుకు రావాలని ప్రభుత్వం భావించింది. ఈ మేరకు ఒంగోలు జిజిహెచ్‌లో క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు చేయడం పేదలకు వరం వంటిది. కరోనరీ ఆర్టరీ వ్యాధి, గుండెపోటు, ఛాతి నొప్పి, కంజెస్టివ్ హార్ట్ ఫెయిల్యూర్, వ్యాస్కులర్ డిసీజ్, పల్మనరీ, హైపర్ టెన్షన్, రక్తం గడ్డకట్టం వాటిని గుర్తించడానికి, చికిత్స చేయడానికి క్యాథ్ ల్యాబ్ ద్వారా సేవలు అందిస్తారు. జిల్లా ప్రజలు క్యాథ్ ల్యాబ్ సేవలు వినియోగించుకోవాలి. అత్యవసర సమయాల్లోనూ గుండెకు సంబంధించిన వైద్యం అందించేందుకు జిజిహెచ్‌లో వైద్యులు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారు.



మంత్రి స్వామిని ఆహ్వానిస్తున్న ఆర్యవైశ్య నాయకులు

పొట్టి శ్రీరాములు జయంతి ఉత్సవాలకు ఆహ్వానం

ప్రజాశక్తి - టంగుటూరు

ఈనెల 16న పిసిపల్లి మండలంలో జరిగే అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవాల ప్రారంభోత్సవానికి రావాలని కోరుతూ సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామికి ఆర్యవైశ్య నాయకులు తూర్పు నాయుడుపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కలసి ఆహ్వానం అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లపోతు వెంకటేశ్వర్లు, మార్కాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ వక్కలగడ్డ మల్లికార్జునరావు తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



గృహ నిర్మాణాలు పరిశీలిస్తున్న డిఈ సత్యన్నారాయణ

గృహనిర్మాణాలు వేగవంతం చేయండి

ప్రజాశక్తి - టంగుటూరు

గృహ నిర్మాణ యూనిట్ అంచనాతో ఎస్‌సీ, బిసీలకు అదనంగా రూ.50వేలు, ఎస్‌టీలకు అదనంగా రూ.75వేలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వనుందని, అబ్దిదారులు సద్వినియోగం చేసుకొని గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలని డిఈ సత్యన్నారయణ లబ్దిదారులను కోరారు. జరుగుమల్లి మండలంలోని వావిలేటిపాడు గ్రామంలో గృహ నిర్మాణ లబ్దిదారులతో ఆయన గురువారం మాట్లాడారు. నిర్మాణాలు త్వరతగతిన పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే అదనపు సాయం గృహ నిర్మాణలకే వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జరుగుమల్లి హౌసింగ్ ఎఈ సీతారామ్‌సింగ్, వావిలేటిపాడు నాయకులు నరాల సోమయ్య, పాలేటి వెంకటరావు పాల్గొన్నారు.



గర్భవతులకు గుడ్లు పంపిణీ చేస్తున్న ఎంపిడిఓ, సిడిపిఓ

గర్భిణులకు అవగాహన

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని జరుగుమల్లిలో సిడిపిఓ మల్లీశ్వరి అద్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని అంగనువాడీ సెంటర్‌లో పోషణ పక్వాడ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 22వరకు అన్ని అంగనువాడీ సెంటర్లలో పోషణ పక్వాడ కార్యకమాలు జరుగుతాయని తెలిపారు. బిడ్డ పుట్టి రెండేళ్లు నిండే వరకు మంచి పౌష్టికాహారం ఇవ్వాలని అన్నారు. గర్భిణిలు, బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గర్భవతులకు పోషణ పక్వాడ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జరుగుమల్లి ఎంపిడిఓ ఎంవి రమణమూర్తి, పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ కావ్య, ఆయురేద వైద్యాధికారి డాక్టర్ స్నేహ మాధురి, జరుగుమల్లి సూపర్‌వైజర్ పి భారతి, కామేపల్లి సూపర్‌వైజర్ ఎల్ విజయ, గర్భవతులు, బాలింతలు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

హాస్పిటల్ కిటికీ అద్దాలు పగలగొట్టిన దుండగులు



మండలంలోని చందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ప్రజాశక్తి-దర్శి

మండలంలో చందలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నలుగురు వైద్యులు అందుబాటులో ఉన్నారు. ప్రతిరోజు 60 నుండి 70 మంది చుట్టుపక్కల గ్రామాల నుండి ఓపీ వైద్యులు వద్ద చూపించుకుంటారు. చందలూరు ప్రక్కనున్న పులిమివారిపల్లి, తుమ్మెదలపాడు, అబ్బాయిపాలెం, బట్టువారిపల్లి, మారెడ్డిపల్లి, బసిరెడ్డిపల్లి, లింగన్నపాలెం, కట్టసింగన్నపాలెం, రెడ్డన్నెపల్లి గ్రామాల నుండి వచ్చి ప్రతిరోజు వృద్ధులు ఉచితంగా మందులు తీసుకుని వెళుతుంటారు. అవసరమైన వారికి 20 నుండి 30 వరకు రక్త పరీక్షలు చేయించుకుంటున్నట్లు టెక్నీషియన్ వసంత కుమార్ తెలిపారు. అయితే ప్రతిరోజు వచ్చే రోగుల కోసం కొన్ని వసతులు ఉన్నప్పటికీ రాత్రిపూట వాచ్మెన్ లేకపోవడంతో ఇటీవల ఐదు కిటికీలకు గుర్తు తెలియని దుండగులు అద్దాలు పగలగొట్టారని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కో ఆర్డినేటర్ సిహెచ్ దయామని తెలిపారు. రాత్రి వేళలో వెనకవైపు తలుపులు పగలగొట్టినట్లు తెలిపారు. అయితే ఎలాంటి వస్తువులు తీసుకోవడానికి కిటికీల సువ్వలు ఉండటంతో వస్తువులు ఏమీ పోలేదని తెలిపారు. ఒక కిటికీలో మాత్రం రావచ్చని దీనికి చెక్కను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వైద్యులు బ్లేస్సి, శ్రీనివాసరావు, సురేఖలు పని చేస్తున్నట్లు తెలిపారు. మంచినీటి కోసం బోరు వేయగా దాని ద్వారా వచ్చే నీటిని ట్యాంకుకు పెట్టినప్పటికీ ట్యాంకు పగిలిపోవడంతో నీరు ఉండటం లేదని అక్కడున్న రోగులు తెలిపారు. మరుగుదొడ్లకు వాడుకోవాలి అంటే ఎప్పటికప్పుడు మోటారు వేసుకొని నీటిని పట్టుకునే పరిస్థితి ఏర్పడిందని సిహెచ్‌సి దయామని తెలిపారు. కోతులు ట్యాంక్ వద్ద ఉన్న పైపులను పీకి వేయడంతో నీరు సరిగా ట్యాంకుకి వెళ్ళటం లేదని తెలిపారు. ప్రస్తుతం డెలివరీ కేసులు ఇక్కడ చేయకపోవడంతో దర్శికి వెళు తున్నారని, ఇక్కడ వైద్యులు అందుబాటులో ఉన్నప్పటికీ వసతులు లేకపోవడంతో ఇక్కడ చేయటం లేదని వైద్యులు తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రక్షణగా వాచ్‌మెన్ నియమించి అభివృద్ధికి పాటుపడాలని అక్కడికి వచ్చిన రోగులు ఎల్లమ్మ, వెంకటేశ్వర్లు కోరారు.



పిహెచ్‌సిలో కిటికీల అద్దాలు పగలగొట్టిన దుండగులు

విద్యుత్..ఆర్థిక అంశాలపై సెమినార్

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో 'విద్యుత్ ఉత్పత్తి, సుంకం, ఆర్థిక అంశాలు' పై సెమినార్ గురువారం నిర్వహించారు. ఇంజనీరింగ్ ఇఇఇ విభాగం ఆధ్వర్యంలో బి టెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సెమినార్ నిర్వహించారు. సెమినార్‌లో ఒంగోలు ట్రిపుల్ ఐటి ఇఇఇ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి జయరాజు మాట్లాడారు. విద్యుత్ ఉత్పత్తి, సుంకం యొక్క ఆర్థిక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి కోర్ రంగంపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ జివికె మూర్తి మాట్లాడుతూ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జరిగే ప్రతీ సెమినార్‌కు విద్యార్థులు హాజరు కావడం వలన కొత్త అంశాలపై అవగాహన కలిగి ఉంటారని అన్నారు. ఎంతో ఉపయోగమని పేర్కొన్నారు. డీన్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ డివి సుబ్బరావు, కాలేజీ మేనేజ్మెంట్ మద్దిశెట్టి కళ్యాణ్, ట్రిపుల్ ఈ విభాగాధిపతి బి నాగరాజు, కన్వేనర్ జగదీశ్వర్‌రెడ్డి, కో-ఆర్డినేటర్ డీ ప్రసాద్ పాల్గొన్నారు.



సెమినార్‌లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ డాక్టర్ జయరాజ్



కరపత్రం ఆవిష్కరిస్తున్న రచయిత అట్లూరి రామారావు

కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి-దర్శి

దర్శి వాస్తవ్యులు గర్నపూడి యోబు రచించిన పద్మ భూషణ్ నటశేఖర సూపర్ స్టార్ ఘట్టమనేని కృష్ణ సినీజీవిత శతకరత్నావరాలు అనే వ్యవహారిక తెలుగు భాష పద్యాల పుస్తక ఆవిష్కరణ కరపత్రం బహుజన రచయిత అట్లూరి రామారావు గురువారం ఆవిష్కరించారు. ఈ నెల 12న సాయంత్రం 5 గంటలకు ఒంగోలులోని ఎన్‌టిఆర్ కళాపరిషత్ మందిరంలో పుస్తకావిష్కరణ చేస్తారని తెలిపారు. కనుక దర్శి ప్రాంత కవులు, కళాకారులు పాల్గొని సభ జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో 4వ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కె కోటేశ్వరరావు, బహుజన ఉద్యోగ సంఘం నాయకులు ఇ వెంకటేశ్వర్లు, న్యూ ఆలెస్ పౌండేషన్ అధినేత కె ప్రశాంత్ పాల్గొన్నారు.

తులశమ్మకు ఘన నివాళి

ప్రజాశక్తి-కొండపి

మండలంలోని అనకర్లపూడి గ్రామానికి చెందిన వైసిపి నాయకుడు, వైస్ ఎంపీపీ వేముల ప్రసాద్ తల్లి వేముల తులసమ్మ అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. గురువారం ఆయన స్వగహంలో నిర్వహించిన దశదినకర్మకు పీడీసీసీబీ మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య హాజరై తులసమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు డాకా పిచ్చిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ గొట్టిపాటి మురళి, షేక్ వన్నూరు, బీసీ సెల్ అధ్యక్షుడు యామవరపు వీర వసంతరావు, యువజన విభాగం అధ్యక్షుడు గంగాధర్, మాజీ కన్వీనర్ గోగినేని వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు బొక్కిసం సుబ్బారావు, మారెడ్డి వెంకటాద్రి రెడ్డి, వేముల రమేష్, మండవ మాలకొండయ్య, బచ్చల కోటు, దివి శ్రీనివాసరావు, పర్చూరి శ్రీనివాసరావు, మోపర్తి నారాయణ, పోకూరి కోటయ్య, వెన్నూరు సుధాకర్, శ్రీనివాసరెడ్డి, పర్చూరి సుబ్బయ్య, మాజీ సోషల్ మీడియా కన్వీనర్ మహేంద్ర పాల్గొన్నారు.



తులసమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వెంకయ్య



పరిశీలిస్తున్న డిప్యూటీ డిఇఓ చంద్రమౌళేశ్వరరావు

స్టాక్ పాయింట్ పరిశీలన

ప్రజాశక్తి-సిఎస్.పురం

స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్ స్టాక్ పాయింట్‌ను డిప్యూటీ డిఇఓ చంద్రమౌలేశ్వరరావు గురువారం పరిశీలించారు. రాబోయే విద్యా సంవత్సరానికి విద్యార్థులకు అందజేసే కిట్స్‌ను భద్రపరిచేందుకు అవసరమైన గదులను పరిశీలించారు. గదులు విశాలంగా ఉండాలని, భద్రత ముఖ్యమని తెలిపారు. ఆయన వెంట సీఎంఓ సోనిరూత్, ఎంఇఓ ప్రసాద్‌రావు, ఎంఐఎస్ కో ఆర్డినేటర్ దీప్తి, సిఆర్‌ఎం టి సతీష్‌కుమార్ ఉన్నారు.

మోడల్ స్కూల్ పరీక్ష వాయిదా

ప్రజాశక్తి-దర్శి

ఆంధ్రప్రదేశ్‌లోని 164 మోడల్ స్కూల్స్ (ఆదర్శ పాఠశాలల)లో 2025-26 విద్యా సంవత్సరంనకు 6వ తరగతిలో విద్యార్థులను చేర్చుకొనుటకై ఈనెల 20న రాష్ట్రవ్యాప్తంగా జరగబోవు ప్రవేశ పరీక్ష ఈస్టర్ పండుగ సందర్భంగా ఈనెల 21కి మార్చినట్లు దర్శి ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ షేక్ హసీనా భాను గురువారం తెలిపారు.

కార్యకర్తలకు 'బూచేపల్లి' పరామర్శ

ప్రజాశక్తి కురిచేడు

మండలంలోని అలవలపాడు గ్రామంలో గురువారం స్థానిక వైసీపీ కార్యకర్తలను వైసిపి జిల్లా అధ్యక్షులు, శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటామని అన్నారు. కార్యకర్తలకు ఏ అవసరం వచ్చినా తమ ఇంటి తలుపులు తెరిచే ఉంటాయని అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి నుసుం వెంకట నాగిరెడ్డి, వైసిపి మండల అధ్యక్షుడు సుబ్బయ్య యాదవ్, మాజీ ఎంపిపి వీరగంధం కోటయ్య, మేరువ సుబ్బారెడ్డి, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గోగులమూడి లింగారెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు రాజయ్య యాదవ్, సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పరామర్శిస్తున్న బూచేపల్లి శివప్రసాదరెడ్డి

పట్టణాభివృద్ధి సంస్థలకు మరిన్ని అధికారాలు

బాపట్ల,రేపల్లె నియోజకవర్గాలతో పట్టణాభివృద్ధి సంస్థ ఏర్పాటు

ప్రజాశక్తి-బాపట్ల

పట్టణ ప్రాంతాల్లో విస్తరించి ఉన్న లేఅవుట్లు, భవన నిర్మాణాలకు ఇక నుంచి పట్టణాభివద్ధి సంస్థ పరిధిలోనే అనుమతులు తీసుకోవాల్సి ఉంటుందని ప్రభుత్వం తాజా ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ మేరకు బాపట్ల పట్టణ అభివద్ధి సంస్థకు గురువారం ఉత్తర్వులు అందాయి. అందులో బాపట్ల పట్టణాభివద్ధి సంస్థ ఒకటి.పట్టణ ప్రాంతాల్లో విస్తరించి ఉన్న పట్టణాభివద్ధి సంస్థలకు ప్రభుత్వం అనేక విధాలుగా వెసులుబాటు కల్పించింది. రాష్ట్రంలో ఒంగోలు ఏలూరు, అమలాపురం, పలమనేరు ,శ్రీకాళహస్తి, పల్నాడు, బాపట్ల లాంటి జిల్లా కేంద్రాలకు విస్తరించి ఉన్న పట్టణాభివద్ధి సంస్థలకు పూర్తిస్థాయిలో బాధ్యతలను అప్పగిస్తూ ప్రభుత్వం తాజాగా నిర్ణయం తీసుకుంది. బాపట్ల పట్టణ పరిధిలో విస్తరించి ఉన్న పట్టణాభివద్ధి సంస్థకు సంబంధించి బాపట్ల నియోజకవర్గంలో కర్లపాలెం, పిట్టలవానిపాలెం ,రేపల్లె నియోజకవర్గంలో చెరుకుపల్లి ,నగరం, నిజాంపట్నం, రేపల్లె మండలాలు విస్తరించి ఉన్నాయి. గత వైసిపి ప్రభుత్వం లో ఏర్పాటైన ఈ పట్టణ అభివద్ధి సంస్థ అప్పట్లో నాంకే వస్తేగా కొనసాగింది. బాపట్ల పట్టణ అభివద్ధి సంస్థ ఏర్పడ్డాక రేపల్లె మాజీ ఎమ్మెల్యే దేవినేని మల్లికార్జున దీనికి చైర్మన్ గా వ్యవహరించారు. వైస్ చైర్మన్‌గా బాపట్ల పురపాలక సంఘం అప్పటి కమీషనర్ భాను ప్రతాప్ బాధ్యతలు నిర్వహించారు. గత వైసిపి ప్రభుత్వంలో ఈ పట్టణాభివద్ధి సంస్థ పనితీరు మొత్తం అస్తవ్యస్తంగా తయారైన పరిస్థితి కనిపించింది. రాష్ట్రంలో పట్టణ అభివద్ధి సంస్థలకు పూర్తిస్థాయిలో బాధ్యతలు కల్పించడంతో గ్రామపంచాయతీల్లో సైతం లేఅవుట్లకు పట్టణ అభివద్ధి సంస్థ అనుమతులు ఇవ్వాల్సి ఉంది. మొత్తంగా పట్టణాభివద్ధి సంస్థ అనుమతులు లేనిదే ఎక్కడా నిర్మాణాలు చేయడానికి వీలు లేదని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు అధికారులకు వచ్చిన తర్వాత దీన్ని అప్డేట్ చేసే ప్రక్రియలో ప్రభుత్వ యంత్రాంగం ఉంది. గతంలో బాపట్ల తో పాటు రేపల్లె వేమూరు అదేవిధంగా చీరాల ఈ ప్రాంతాల మొత్తం కలిపి గుంటూరులోని కొంత భాగం పత్తిపాడు వరకు దీని కలుపుతూ అప్పట్లో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బాపట్ల, రేపల్లె నియోజకవర్గం వర్గాలకు మాత్రమే ఈ బాపట్ల పట్టణఅభివద్ధి సంస్థను పరిమితం చేశారు. పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో లేఅవుట్లు వెయ్యాలన్నా, నూతన భవనాలు నిర్మించాలన్నా పట్టణ అభివద్ధి సంస్థ అనుమతి తప్పనిసరి అని ప్రభుత్వం విడుదల చేసిన తాజా ఉత్తరంలో పేర్కొంది. దాదాపు 100 గ్రామాల్లో బాపట్ల పట్టణ అభివద్ధి సంస్థ తన సేవల్ని విస్తరించనుంది. ఇప్పటివరకు పేరుకు మాత్రమే పట్టణాభివద్ధి సంస్థ గా కొనసాగుతున్న దీని కార్యాలయానికి కొత్త హంగులు చేకూరి అవకాశం కనిపిస్తుంది. పట్టణాభివద్ధి సంస్థ చైర్మన్‌గా సలగల రాజశేఖర్ బాబు , వైస్ చైర్మన్ గా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్ కొనసాగుతున్నారు. మొత్తం మీద బాపట్ల ప్రాంతాల్లోని అనేక గ్రామాలకు ఈ పట్టణాభివద్ధి సంస్థ ద్వారా మెరుగైన సేవలు అందే అవకాశం ఉంది. ఈ సంస్థ కార్య నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, అదేవిధంగా ఒప్పంద సిబ్బందిని నియమించుకుని నూతన భవనంలో దీన్ని ఏర్పాటు చేసే విధంగా ఇప్పటికే ప్రభుత్వం చర్యలు చేపడతోంది. రానున్న రెండు మూడు నెలల్లోనే ఈ బాపట్ల పట్టణ అభివద్ధి సంస్థ కొత్త హంగులతో ప్రజలకు విశిష్టమైన సేవలను అందించేందు సిద్ధం చేస్తున్నారు.



బాపట్ల పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయం

డ్రైన్ నిర్మాణ పనులు ప్రారంభం

ప్రజాశక్తి- పంగులూరు : మండలపరిధిలోని భగవాన్ రాజుపాలెం వద్ద జాతీయ రహదారి పక్కన డ్రైన్ నిర్మాణ పనులకు అధికారులు గురువారం స్వీకారం చుట్టారు. ఈనెల 1న రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ భగవాన్ రాజుపాలెం ఎస్‌పి కాలనీలో పింఛన్ల పంపిణీ కి వెళ్లారు. ఆసమయంలో రోడ్డుపై మురుగు నీరు పేరుకుపోవడాన్ని గమనింఇచ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో స్పందించిన అధికారులు కాలనీలోని మురుగు నీరు ముందుకు పోయేలా ఫ్లైఓవర్ ప్రక్కన అప్రోచ్ రోడ్డు వైపు డ్రైయిన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు శింగరావు, ఎస్ఐ వినోద్‌బాబు, పంచాయతీ అధికారులు ,హైవే సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి రావూప్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలు జిఎస్‌టి చెల్లించాలి

ప్రజాశక్తి- భట్టిప్రోలు : మండల పరిధిలోని గ్రామ పంచాయతీలలో ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు జిఎస్‌టిని తక్షణమే చెల్లించాలని బాపట్ల జిల్లా అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ మారుతీరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీ కార్యదర్శులతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎంపిడిఒ వెంకటరమణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మారుతీరావు మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి విడుదలైన నిధులతో జరిగిన ప్రతి పనికి చెల్లించాల్సిన జిఎస్‌టి గురించి గ్రామపంచాయతీలు ముందుగా వివరాలు నమోదు చేసుకొని ప్రభుత్వానికి సంబంధించిన అకౌంట్‌కుజమ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి ఊహారాణి, మండల పరిపాలన అధికారి జలజ, పిఆర్ ఎఇ రామచంద్రరావు,కార్యదర్శులు పాల్గొన్నారు.

గృహాల సందర్శనలో ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-అద్దంకి : అద్దంకి పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల(సత్రంబడి) ఉపాధ్యాయుల బందం ఎంఇఒ బూదాటి సుధాకరరావు ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రత్యేక నమోదు కార్యక్రమంలో భాగంగా పాఠశాల పరిధిలోని గుంజి వారిపాలెం, గానుగాపాలెం లోని గృహాలను సందర్శించారు. 5 సంవత్సరాలు నిండిన పిల్లలను పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. గుంజివారిపాలెం అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో ఇద్దరు,గానుగాపాలెం అంగన్‌వాడీ కేంద్రం పరిధిలోని ఇద్దరు విద్యార్థులను గుర్తించి వారి ఆడ్మిషన్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ సుధాకర్‌రావు. (పధానోపాధ్యాయుడు ఇట్టా రామారావు, ఉపాధ్యాయులు మానికొండ ధనలక్ష్మి, ఎం. వేదవతి, కె.కవితాలక్ష్మి, గుడి కొండమ్మ, సువర్చల,షేక్ మస్తాన్ వలి,అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

ప్రజాశక్తి -పర్చూరు

గర్భిణులు పోషకాహార నివారణకు సమతుల్య ఆహారం తీసుకోవాలని సిడిపిఒ జి. జి సుభద్ర తెలిపారు. పర్చూరు, కొల్లవారిపాలెంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడ పక్షోత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగా పోషకాహార ప్రదర్శన, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలకు వెయ్యి రోజుల సంరక్షణపై అవగాహన కల్పించారు. గర్భం దాల్చిన రోజు నుంచి బిడ్డకు రెండు సంవత్సరాలు నిండే వరకూ చేసే సంరక్షణ 1000 రోజుల సంరక్షణ తెలిపారు. వీటిని గోల్డెన్ డేస్ అంటారని పేర్కొన్నారు. గర్భం దాల్చినప్పటి నుంచి డెలివరీ అయి బిడ్డకు రెండు సంవత్సరాలు నిండే వరకూ కూడా సమతుల్య ఆహారం తీసుకోవాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు క్రమం తప్పకుండా వేయిస్తే తల్లి బిడ్డ కూడా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్స్ అన్నపూర్ణ, దీప శామ్యూల్, పంచాయతీ సెక్రెటరీ అనూష ,ఎఎన్ఎం సుభాషినిఅంగన్‌వాడీలు, చిన్నారులతల్లులు పాల్గొన్నారు.

పంగులూరు : బిడ్డలకు తల్లిపాలు 6 నెలల వరకు తప్పనిసరిగా ఇవ్వాలని ముప్పవరం సెక్టార్ ఐసిడిఎస్ సూపర్ వైజర్ పద్మజ తెలిపారు. మండల పరిధిలోని రేణింగవరం గ్రామంలోని 1,2 అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మజ మాట్లాడుతూ ఆరు నెలల వరకూ బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. ఏడవ నెల నుంచి బిడ్డకు అనుబంధాహారం ఇవ్వాలని తెలిపారు. రాగి జావా, పండిన పండ్లు ఇవ్వాలన్నారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు బొరెడ్డి ఓబుల్ రెడ్డి గర్భిణులకు ఒక్కొక్కరికి 1,000 రూపాయల వంతున నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు కష్ణకుమారి, షైనీ, సుమలత తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిడిపిఒ

ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-అద్దంకి

మండల పరిధిలోని తిమ్మాయపాలెం ఎస్‌సి పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఇఒ బి. సుధాకరరావు, చీరాల డివిజన్ ఉప విద్యాధికారి గంగాధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డిఇఒ గంగాధర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో నైపుణ్యాలు గణనీయంగా పెరిగినట్లు తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో వార్షికోత్సవాలు నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భ:గా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎంవి.రమణారెడ్డి,ఉపాధ్యాయులు, సిఆర్‌పిని డిప్యూటీ డిఇఒ అభినందించారు. అనంతరం మండల విద్యాశాఖ అధికారి బి. సుధాకర్రావును సన్మానించారు. అదేవిధంగా పాఠశాలకు అనేక విధాలుగా సహకరి స్తున్న పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి దంపతులను సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీరామచంద్రమూర్తి విద్యార్థులకు రాబోవు విద్యాసంవత్సరానికి సంబంధించి పెన్నులు, నోట్ బుక్స్ అందజేసేందుకు రూ. 7,500 నగదును ప్రధానోపాధ్యాయుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, కాంప్లెక్స్ చైర్మన్ పి.గంగాధర్ కాంప్లెక్స్ సిఆర్‌పి ఎం. రమేష్ పాల్గొన్నారు.


పుట్టరాంజు దంపతులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి- అద్దంకి : మహాత్మ పూలే, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల మరియు కళాశాల విద్యార్థులో నియోజక వర్గ స్థాయిలోవ్యాసరచన, వక్తృత్వ పోటీలు గురువారం నిర్వహించారు. ఈ పోటీలకు వివిధ పాఠశాలలు, కళాశాలల నుంచి 400 మంది పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ పోటీ పరీక్షలను చక్రాయపాలెం జడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయుడు కెవి. శ్రీనివాసరావు, వేటపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపతోటి శాంసన్ ప్రారంభించారు. విజేతలకు నగదు బహుమతులు అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘ నాయకుడు పూర్ణచంద్రరావు, జయంతి ఉత్సవాల కమిటీ కన్వీనర్ అంకం కిరణ్ కుమార్, సిద్దు బ్రహ్మాం అనీల్, వీరు రాంబాబు, శేషయ్య, శ్రీనివాసరావు, శాంసన్, కోటేశ్వరరావు, ఆనంద్, రవీంద్రబాబు, శ్రీనివాసరావు, అల్లడి ఆంజనేయులు, శ్రీకష్ణ, రాజశేఖర్ అంకమ్మరావు, వై.నాగయ్య నల్లగుండ్ల శ్రీనివాసరావు, బాబూరావు, వీరాంజనేయులు, గురవయ్య, నాగరాజు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి -పర్చూరు : డిఎస్‌సి రిక్రూట్మెంట్ - 2025 పరీక్షలకు ఆన్‌లైన్ ద్వారా ఉచిత శిక్షణ కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపిడిఒ ప్రద్యుమ్న కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. బాపట్ల జిల్లాకు చెందిన బీసీ , ఈ బీసీ ఎస్ సి, ఎస్‌టి కులాలకు చెందిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ నమోదు చేసుకున్న దరఖాస్తులను వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికారిక అధికారి కార్యాలయంలో అందజేయాలన్నారు. ఉచిత ఆన్‌లైన్ శిక్షణకు టెట్ పరీక్ష క్వాలిఫై అయిన అభ్యర్థులు మాత్రమే అర్హులని తెలిపారు. అభ్యర్థుల ఎంపిక విధానం టిటిసి మార్కులు ఆధారంగా ఉంటుందన్నారు. ఎంపికైన అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో ఉచిత శిక్షణ ఇస్తారని తెలిపారు. పూర్తి వివరాలకు 9963833578, 630933 5544 సెల్ నంబర్లలో సంప్రదించాలని ఎంపిడిఒ తెలిపారు.

చెరుకుపల్లి : డిఎస్‌సి- 2025 అభ్యర్థులు ఆన్‌లైన్‌లో కోచింగ్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపిడిఒ షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. అర్హులైన బీసీ, ఎస్సీ ఎస్టీ ఓబీసీ, ఇబీసీ అభ్యర్థులు తమ గ్రామ సచివాలయాల్లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. టెట్ క్వాలిఫై అయిన అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనేందుకు అర్హులని తెలిపారు.

జాతీయ జెండా ఆవిష్కరణ

ప్రజాశక్తి- అద్దంకి : స్థానిక కెఆర్‌కె డిగ్రీ కళాశాలలో ఎన్‌సిసి రైసింగ్ డే గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ కల్నల్ హాజరై కళాశాల ప్రాంగణంలో జాతీయ జెండా ను ఆవిష్కరించారు. కళాశాలకు ఎన్‌సిసి యూనిట్‌ను ప్రదానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెఆర్‌కె డిగ్రీ కళాశాలకు ఎన్‌సిసి యూనిట్ మంజూరులో కీలకంగా వ్యవహరించిన కమాండర్‌కు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. ఎన్‌సిసి యూనిట్ చేరిన విద్యార్థులను ఎలాంటి ఖర్చు లేకుండా రిపబ్లిక్ వేడుకలుకు, టిఎస్ సి, ఎన్ సిసి క్యాంపులకు తీసుకెళ్లి సర్టిఫికెట్లు ప్రధానం చేస్తారని తెలిపారు. ఆ సర్టిఫికెట్ ఉంటే ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ మోహన్ రావు,మేజర్ డిఎస్ఆర్‌కె.రాజు,ఎఎన్ఒ,అవల్దార్ కిషన్ కుమార్, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

కంప్యూటర్ కోర్సుల్లో శిక్షణ

ప్రజాశక్తి -అద్దంకి

మండల పరిధిలోని తిమ్మాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కంప్యూటర్ కోర్సుల్లో ఇంటర్ షిప్ కోర్స్ ఈ నెల 7 నుంచి 17 వరకూ నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.గంగాధర్ తెలిపారు. శిక్షణలో భాగంగా విద్యార్థులకు కంప్యూటర్‌లో మెలుకవలు, నైపుణ్యతను గురించి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థులు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

వెట్టిచాకిరీ వ్యవస్థ నిర్మూలనకు కృషి

- బాధితుల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు
- అధికారులను ఆదేశించిన కలెక్టర్ తమీమ్ అన్సారియా



వాల్‌స్టిక్కర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తమీమ్‌అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో వెట్టి చాకిరీ వ్యవస్థను పూర్తి స్థాయిలో నిర్మూలించేలా అన్ని శాఖల అధికారులు దృష్టి సారించడంతో పాటు విముక్తి పొందిన వారికి పునరావాసం కల్పించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా కషి చేయాలని కలెక్టర్ ఏ తమీమ్‌అన్సారియా పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో వెట్టి చాకిరీ వ్యవస్థ రద్దు చట్టం 1976 పై అవగాహన కల్పించేందుకు అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లకు జిల్లా స్థాయి వర్క్ షాప్ గురువారం జరిగింది. తొలుత ఐజెఎం (ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్) ప్రతినిధి ప్రియాంక వెట్టి చాకిరీ వ్యవస్థ రద్దు చట్టం 1976పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల రెస్క్యూ చేసి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో వెట్టి చాకిరీ వ్యవస్థలో పనిచేస్తున్న వారిని గుర్తించి బయటకు తీసుకొచ్చామన్నారు. కొత్తపట్నం మండలంలోని అల్లూరు, ఈతముక్కల గ్రామాలకు చెందిన ఏడు కుటుంబాల వారు పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలో జామాయిల్ పనికి వెళ్ళగా, వారి అమాయకత్వాన్ని, అవసరాన్ని, పేదరికాన్ని అవకాశంగా చేసుకున్న యజమాని వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నాడన్నారు. గర్భిణులు, బాలింతలతో బలవంతంగా పని చేయిసున్నట్లు అధికారుల దష్టికి రావడంతో జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి వారిని వెట్టిచాకిరి నుంచి విడిపించడంతో పాటు వారికి రిలీవ్ సర్టిఫికేట్స్, ప్రభుత్వం తరుపున నష్టపరిహారం ఇప్పించామన్నారు. వీరిని వెట్టిచాకిరి నుండి విముక్తి చేయడంలో కృషి చేసిన ఒంగోలు ఆర్డీవో కె. లక్ష్మి ప్రసన్న, కొత్తపట్నం తహశీల్దార్ పి.మధుసూదనరావును కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ఎవరైనా వెట్టిచాకిరి వ్యవస్థ నుండి విడిపించినప్పటికీనీ, వారు మరలా వ్యవస్థలోకి నెట్టబడకుండా వారికి పునరావాసం కల్పించాలన్నారు. వారు సమాజంలో గౌరవంగా జీవించేలా వారికి ఉపాధి, స్థిర నివాసం, పిల్లల భవిష్యత్ కోసం అందరూ పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని శాఖల అధికారులు తమ పరిధిలోని వెట్టి చాకిరీ కార్మికులను గుర్తించి విముక్తి కల్పించేలా పనిచేయాలని, విముక్తి పొందిన వారికి పునరావాసం కల్పించడంలో సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈ సందర్భంగా ఈ- శ్రమ్ పోర్టల్ లో ప్లాట్ ఫారం కార్మికులు, గిగ్ కార్మికుల్ని సమీకరణ, పేర్లు నమోదు అవగాహన కోసం కార్మిక శాఖ రూపొందించిన వాల్ స్టిక్కర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు పాల్గొన్నారు.

పేదలకు భూమి దక్కే వరకు పోరాటం

- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ
- లబ్ధిదారులతో కలిసి అగ్రహారం భూములను పరిశీలించిన సిపిఐ బృందం



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

అర్హులైన ప్రతి పేదవాడికీ నివేశనా స్థలం దక్కేవరకు పోరాటం ఆగదని, పేదలకు తాము అండగా ఉంటామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ అన్నారు. ఒంగోలులోని అగ్రహారం వద్ద గత ప్రభుత్వం 22 వేల మందికి పంపిణీ చేసిన భూములను లబ్ధిదారులతో కలిసి ఆ పార్టీ బందం గురువారం నాడు పరిశీలించింది. ఈ సందర్భంగా రామకష్ణ మాట్లాడుతూ పేదలకు పట్టణంలో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ అమలు కోసం రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఒంగోలు నగరంలోని పేదలకు అగ్రహారం వద్ద గత ప్రభుత్వం 400 ఎకరాలకు పైగా కొనుగోలు చేసి 22 వేల మంది పేదలకు భరోసా పత్రాలు ఇచ్చారని, ఏ ఒక్కరికీ పొజిషన్ చూపలేదని పేర్కొన్నారు. ఇక్కడ రాళ్లు తప్ప కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. చేతిలో పత్రాలను ఏం చేసుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. కొత్తగా వచ్చిన కూటమి ప్రభుత్వం అనర్హుల పేరుతో ఎవరికీ పొజిషన్ చూపలేదని ఆరోపించారు. తెలుగు దేశం ప్రభుత్వం నిర్మించిన టిట్కో గహాలు దాదాపుగా 80 శాతం పూర్తి అయినప్పటికీ లబ్ధిదారులకు కేటాయించలేదన్నారు. గత ప్రభుత్వం టిట్కో గహాలపై ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని విమర్శించారు. తక్షణమే టిడ్కో గృహాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు గ్రామీణ ప్రాంతంలో పేదలకు మూడు సెంట్లు, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు చొప్పున పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లబ్ధిదారులతో కలెక్టరేట్ వద్ద చేపట్టిన ధర్నాలో రాష్ట్ర కార్యదర్శి రామకష్ణ, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడారు. అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి ఓబులేసుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ వెంకట్రావు, వడ్డే హనుమారెడ్డి, కె వీరారెడ్డి, ఆర్ రామకష్ణ, ఎం విజయ, ఎన్ మురళి, ఒంగోలు నగర కార్యదర్శి వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, జిల్లా నాయకులు లక్ష్మి, అంజయ్య, రవి, బాలకోటయ్య, ప్రభాకర్, స్థానికులు పాల్గొన్నారు.

జిల్లాలో అభివృద్ధి పనులు వేగవంతం

బాపట్ల ఎంపీ కృష్ణప్రసాద్



మాట్లాడుతున్న ఎంపీ కృష్ణప్రసాద్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపట్టిన అభివద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ అధికారులకు సూచించారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో దిశ డిస్ట్రిక్ట్ డెవలప్మెంట్ కోఆర్డినేషన్, మానిటరింగ్ కమిటీ సమావేశం ఎంపి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంపి కష్ణ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో చేపట్టిన పనులను అలసత్వం లేకుండా పూర్తి చేయాలన్నారు. జిల్లాను అభివద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. జిల్లాలో రహదారుల మరమ్మత్తులను ఈనెల 15వ తేదీలోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ జిల్లాలో కేంద్ర ప్రభుత్వం నిధులతో మంజూరు చేసిన అభివద్ధి పనులను పారదర్శకంగా అమలు చేస్తున్నామన్నారు. జిల్లాలో త్రాగునీటి పథకాల మరమ్మత్తుల కోసం జలజీవన్ మిషన్ కింద 400 పనులు రూ 149 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదన పంపామని ఆయన తెలిపారు. సమావేశంలో బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ , సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, ప్రకాశం జిల్లా పరిషత్ సీఇఓ చిరంజీవి ,గుంటూరు జిల్లా పరిషత్ సీఇఓ బోసు, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, గహనిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు, గ్రామీణనీటి సరఫరా శాఖ ఎస్.సి అనంత రాజు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లకు డోర్ నెంబర్లు వేయిస్తాం

రాజకీయ పార్టీల ప్రతినిధులకు డిఆర్ఓ హామీ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంతో పాటు జిల్లాలోని మున్సిపాలిటీలలో ఇళ్ళకు డోర్ నెంబర్లు వేయిస్తామని జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని డిఆర్ఓ ఛాంబర్‌లో గురువారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల జిల్లాలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశాలు నిర్వహిస్తున్నారు. వైసిపి ప్రతినిధి దామరాజు క్రాంతికుమార్ మాట్లాడుతూ ఒంగోలు నగరంతో పాటు జిల్లా లోని మున్సిపాలిటీలలో, నగర పంచాయతీలలో డోర్ నెంబర్ లేకపోవడంతో కొత్తగా ఓట్లు చేర్చుకోవడానికి ఓటర్లు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే డోర్ నెంబర్లు వేయించాలని కోరారు. డిఆర్ఓ స్పందిస్తూ నగర, మున్సిపల్ కమిషనర్లకు చెప్పి డోర్ నంబర్లు వేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, కనిగిరి ఆర్డీవో కేశవర్ధనరెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఆర్.వెంకట శివరామిరెడ్డి, ఎస్.జాన్సన్, ఏ. కుమార్, ఎస్.వరకుమార్, ఎంవి సత్యనారాయణ, జిల్లా ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

అవిశ్వాస తీర్మానంపై కొనసాగుతున్న ఉత్కంఠ

- పరస్పర అంగీకారంతో కౌన్సిల్ సభ్యులు ముందుకు..
- ఎమ్మెల్యే కొండయ్య కనుసన్నల్లో పురపాలన



ప్రజాశక్తి-చీరాల, బాపట్ల జిల్లా

చీరాల మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావుపై అవిశ్వాస తీర్మానం పెడతారా.? లేదా.? అన్న విషయంపై ఉత్కంఠ కొనసాగుతోంది. చీరాల పురపాలక సంఘ వ్యవహారాలు క్రమేపి స్థానిక శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య కనుసన్నల్లోకి వెళుతున్నాయి. అధికార టిడిపిలోకి వచ్చిన వైసిపి కౌన్సిలర్లు పదేపదే చేస్తూ వచ్చిన విన్నపాల మేరకు వైసిపికి చెందిన చీరాల మున్సిపల్ ఛైర్మన్ జంజనం శ్రీనివాసరావుపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు సూత్రప్రాయంగా అంగీకారం తెలిపిన ఎమ్మెల్యే కొండయ్య పురపాలనపై పట్టు సాధించేందుకు వ్యూహం ప్రకారం ముందుకు వెళుతున్నట్లు తెలుస్తోంది. చీరాల ఎమ్మెల్యేగా కొండయ్య గెలిచినప్పటి నుంచి రాజకీయాలకు అతీతంగా కలిసి ముందుకు సాగుతామని చెబుతూ వచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి మున్సిపల్ ఛైర్మన్‌గా ఉన్న జంజనం కూడా ఎలాంటి వివాదాలు లేకుండా ముందుకు సాగాలనే ఆలోచనతోనే ఉన్నారు. మాజీ శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి కూడా పట్టణాభివృద్ధికి అందరూ కలిసి ముందుకు వెళ్లాలని ఛైర్మన్, వైసిపి కౌన్సిలర్లకు గతంలోనే చెప్పారు. ఎమ్మెల్యే కొండయ్య, మాజీ ఎమ్మెల్యే కరణం బలరాం, ఛైర్మన్ జంజనంలు దశాబ్దాల కాలంగా కలసిమెలసి ముందుకు సాగిన వారే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అధికార టిడిపిలో చేరిన వైసిపి కౌన్సిలర్లు మున్సిపల్ ఛైర్మన్‌ను దింపాలనే ప్రయత్నాలు మొదలుపెట్టారు. పార్టీలో చేరే సమయంలో వారికి ఎమ్మెల్యే కొండయ్య ఎలాంటి హామీలూ ఇవ్వలేదని తెలుస్తోంది. కౌన్సిల్‌లో ఇరుపార్టీల నుంచి ఒకరిద్దరు కౌన్సిలర్ల కారణంగా గడిచిన రెండు నెలలుగా వివాదాలు తలెత్తాయి. ఈ క్రమంలో కొందరు కౌన్సిలర్ల విజ్ఞప్తుల మేరకు ఛైర్మన్ జంజనంపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు ఎమ్మెల్యే కొండయ్య అంగీకరించడంతో ఛైర్మన్‌కు వ్యతిరేకంగా సంతకాల సేకరణ చేపట్టారు. 18 మంది కౌన్సిలర్ల సంతకాలతో అవిశ్వాసం తీర్మానం పెట్టవచ్చు. అది నెగ్గేందుకు 23 ఓట్లు అవసరం ఉంది. అధికార టిడిపికి చీరాల మున్సిపల్ కౌన్సిల్‌లో ఒక్క కౌన్సిలరే ఉండగా, అవిశ్వాసం ప్రతిపాదన ముందు వరకు టిడిపికి వైసిపికి చెందిన కౌన్సిలర్లు 13 మంది మద్దతు పలికారు. సంతకాల సేకరణ నాటికి టిడిపికి మద్దతు తెలుపుతున్న కౌన్సిలర్ల సంఖ్య 16కు చేరినట్లు తెలుస్తుంది. వీరితో పాటు స్వతంత్రులుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్ వర్గీయులు ఐదుగురు కూడా టిడిపి వర్గానికి మద్దతు ఇస్తున్నట్లు చెబుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే, బాపట్ల ఎంపీల ఎక్స్ అఫిషియో ఓట్లతో అవిశ్వాసం తీర్మానం నెగ్గేందుకు కావలసి 23 ఓట్ల సంఖ్యాబలం వస్తుంది. అయితే తమకు మద్దతు పలుకుతున్న కౌన్సిలర్లలో ఎవరిని ఛైర్మన్ అభ్యర్థిగా ఎంపిక చేయాలన్న విషయంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. గట్టిగా ఐదుగురు కౌన్సిలర్లు ఛైర్మన్ పదవిని కోరుకుంటున్నారు. వీరిలో ఎవరిని ఎంపిక చేసినా మిగతా వారి స్పందన ఎలా ఉంటుందనేది అంతుపట్టని విషయంగా ఉంది. నూతన ఛైర్మన్ ఎంపిక విషయాన్ని ఎమ్మెల్యే నిర్ణయానికి వదిలిపెట్టినా.. ఒక నిర్ణయం తీసుకున్నాక మిగతా వారు ఏకగ్రీవంగా అందుకు అంగీకరిస్తారన్న నమ్మకం లేకుండా పోయింది. దీంతో పాటు అవిశ్వాసం నెగ్గేందుకు మాజీ ఎమ్మెల్యే ఆమంచి సహకారం తీసుకోవలసి వస్తుంది. ఆమంచి మాట వినే కౌన్సిలర్లు 10 మంది వరకు కౌన్సిల్‌లో ఉన్నారు. ఈ క్రమంలో ఆయన ఏమి షరతులు పెడతారో తెలియదు. దీంతో పాటు టిడిపి అధిష్టానం ఆమంచి విషయంలో నేటికీ గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది. కౌన్సిలర్ల మాట విని అవిశ్వాస తీర్మానం పెడితే ఆ శిరోభారం అంతా ఎమ్మెల్యే కొండయ్యనే భరించాలి. చీరాల రాజకీయం ఎప్పుడు ఎలా ఉంటుందో ఎవరికీ అర్థం కాదు. ఈ కారణంగానే ఎమ్మెల్యే కొండయ్య వేచి చూసే ధోరణితో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో పాటు కౌన్సిల్‌లో తమ మాటే చెల్లుబాటు అవుతున్నప్పుడు ఇక అవిశ్వాస తీర్మానం ఎందుకు అనే అంశం కూడా ముందుకు వస్తోంది. బుధవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో దాదాపు అన్ని అంశాలు అధికార టిడిపి, ఎమ్మెల్యే కొండయ్య సూచనలతో పెట్టినవే.. కౌన్సిల్ సమావేశంలో పెట్టిన 41 అంశాలను అధికార, ప్రతిపక్ష కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. చీరాల పురపాలనలో ఒకరిద్దరి కారణంగా ఎమ్మెల్యే, ఛైర్మన్ల మధ్య అంతరాలు తలెత్తుతున్న విషయాన్ని ఇద్దరూ గ్రహించినట్లు తెలుస్తోంది. రెండు దశాబ్దాలుగా ఇద్దరి మధ్య స్నేహపూర్వక వాతావరణం ఉన్న క్రమంలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అధికారిక అంశాల్లో ఇద్దరూ మాట్లాడుకుంటూ ముందుకు సాగాలని భావిస్తున్నట్లు చెబుతున్నారు. దీని ఫలితంగానే బుధవారం నాటి కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం అని తెలుస్తోంది. మరి రానున్న కాలంలో కూడా ఇలానే పరస్పర అంగీకారంతో ముందుకు సాగుతారా లేక అవిశ్వాస తీర్మానంకు వెళతారా అన్నది వేచి చూడాల్సి ఉంది.